RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | సోమవారం, జూలై 6, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 72 | పేజీలు: 8 | వెల : రూ.1




## గ్యాస్ సరఫరాపై అత్యవసర ఆంక్షలు ఎత్తివేసిన కేంద్రం

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు కేంద్ర అనుమతులు వేగవంతం చేయాలి

### మెట్రో ఫేజ్-1 స్వాధీనం ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి లేఖలు



హైదరాబాద్, జూలై 5: హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2 విస్తరణకు అవసరమైన అనుమతులు మంజూరు చేయడంతో పాటు, మెట్రో ఫేజ్-1ను తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి విడివిడిగా లేఖలు రాశారు. ఇటీవల జూన్ 23, 24 తేదీల్లో కేంద్ర మంత్రులతో జరిగిన ఉన్నతస్థాయి సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి ఈ లేఖల్లో ప్రస్తావించారు. ఆ సమావేశాల్లో మెట్రో ఫేజ్-1 ఆస్తుల విలువ నిర్ధారణ (వాల్యుయేషన్), అధిక వడ్డీ రుణాల పునర్వ్యవస్థీకరణ (రిఫైనాన్సింగ్), అలాగే మెట్రో ఫేజ్-2 విస్తరణకు అవసరమైన దీర్ఘకాలిక ఆర్థిక వనరుల సమీకరణపై సమగ్ర అధ్యయనం నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వ నోడల్ ఏజెన్సీ లిఎస్‌బీఐ క్యాప్స్ (SBI CAPS)ను నియమించాలని ఉమ్మడిగా నిర్ణయించిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే, ఈ ప్రక్రియలో భాగంగా కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (ToR) ఖరారు చేయకపోవడం, ఎస్‌బీఐ క్యాప్స్‌కు అధికారికంగా బాధ్యతలు అప్పగించడంలో జాప్యం జరుగుతుండటంపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆలస్యం కారణంగా మెట్రో ఫేజ్-1 నిర్వహణలో రోజువారీ ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఫేజ్-2కు సంబంధించిన డీపీఆర్‌ల ఆమోదం, నిధుల సమీకరణ ప్రక్రియలు కూడా మందగిస్తున్నాయని పేర్కొన్నారు. దీంతో ప్రాజెక్టు అమలు మరింత ఆలస్యమై వ్యయం గణనీయంగా పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. హైదరాబాద్ భవిష్యత్ ప్రజా రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో ఫేజ్-2 విస్తరణ పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం కాకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో ఇద్దరు కేంద్ర మంత్రులు వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని ఎస్‌బీఐ క్యాప్స్ నియామక ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని కోరారు. కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల మధ్య తీసుకున్న నిర్ణయాలు వేగంగా అమలైతే మెట్రో ఫేజ్-1 స్వాధీనం ప్రక్రియ పూర్తికావడంతో పాటు, మెట్రో ఫేజ్-2 విస్తరణ పనులు ఎలాంటి జాప్యం లేకుండా ముందుకు సాగుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# కన్నేపల్లిలో కేటీఆర్ మీడియా సమావేశం..

## ఎంపీ వద్దిరాజు సహా పాల్గొన్న పలువురు బీఆర్ఎస్ నేతలు



కన్నేపల్లి, జూలై 5: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే.టీ. రామారావు (కేటీఆర్) కన్నేపల్లి పంప్ హౌస్‌ను సందర్శించిన అనంతరం పార్టీ ముఖ్య నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, సాగునీటి పరిస్థితులు, కన్నేపల్లి పంప్ హౌస్ నిర్వహణ అంశాలపై ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ వెంట బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు. అలాగే శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, గుంటకండ్ల జగదీష్ రెడ్డి, టీ. జీవన్ రెడ్డి హాజరయ్యారు. ఇతర ముఖ్య నాయకుల్లో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యేలు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పాల్గొన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, పుట్టా మధుకర్, ఆశన్నగారి జీవన్ రెడ్డి, వీ. సతీష్ కుమార్, చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు. కన్నేపల్లి పంప్ హౌస్ వద్ద జరిగిన ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణ, నీటి లభ్యత, రైతులకు సాగునీటి సరఫరా వంటి అంశాలపై చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.







# భువనగిరి గడ్డపై తెలంగాణ రాజ్యాధికార సమరభేరి

### పెత్తందారీ రాజకీయాలకు చరమగీతం..
### బీసీల రాజ్యాధికారమే లక్ష్యం: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

భువనగిరి, జూలై 5 (వాయిస్ టుడే):లి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన లి'రాజ్యాధికార సమరభేరి'లి బహిరంగ సభకు భారీ సంఖ్యలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజలు హాజరయ్యారు. సంస్కృతిక కార్యక్రమాలు, ఒగ్గుకథలు, జానపద ప్రదర్శనలు, బీసీల జీవన విధానాన్ని ప్రతిబింబించే నృత్యాలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ, బీసీ ఉద్యమ నాయకుడు తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణలో దశాబ్దాలుగా కొనసాగుతున్న పెత్తందారీ రాజకీయాలకు ముగింపు పలికే సమయం ఆసన్నమైందన్నారు. బీసీలకు రాజ్యాధికారం సాధించడమే తమ ఉద్యమ లక్ష్యమని, ప్రతి బీసీ బిడ్డ నడుం బిగించి ఈ పోరాటంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీసీల జనాభా అధికంగా ఉన్నప్పటికీ అధికారంలో వారికి తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదని పేర్కొన్నారు. జనాభాకు అనుగుణంగా రాజకీయ అవకాశాలు, మంత్రి పదవులు, ముఖ్యమంత్రి పదవి వంటి అత్యున్నత స్థానాల్లో బీసీలకు అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

**'సర్జికల్ స్ట్రైక్--59' ప్రకటించిన మల్లన్న**

రాష్ట్ర రాజకీయాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో లి"సర్జికల్ స్ట్రైక్--59"లి పేరుతో ప్రత్యేక రాజకీయ కార్యాచరణను ప్రారంభించినట్లు మల్లన్న ప్రకటించారు. యాభై తొమ్మిది మంది పెత్తందారీ నేతలను రాజకీయంగా ఓడించడమే తమ లక్ష్యమని పేర్కొంటూ, బీసీల రాజకీయ సాధికారత కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

**ల్యాండ్ సీలింగ్ చట్టం సవరణ -- భూముల పంపిణీ హామీ**

ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని సవరించి ప్రభుత్వ భూములు, ఇతర అర్హమైన భూములను భూమిలేని పేదలకు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో బీసీలకు దక్కాల్సిన భూములు అందకుండా జరిగాయని ఆరోపిస్తూ, భూముల విషయంలో వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సామాజిక న్యాయం జరిగేలా విధానాలు అమలు చేస్తామని తెలిపారు.

**బీసీ ఉద్యమంలోకి మేధావులు**

ప్రభుత్వ వైద్యుడిగా పనిచేస్తున్న డాక్టర్ భిక్షపతి తన ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. బీసీలకు రాజకీయ అధికారం సాధించే ఉద్యమంలో భాగస్వామి కావడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మాజీ మావోయిస్టు నాయకుడు పిట్టల శంకర్ కూడా పార్టీలో చేరారు.



**పలువురు నాయకుల ప్రసంగాలు**

సభలో బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు దేవల్ల సమ్మయ్య, ఎంబీటీ పార్టీ ప్రతినిధి అంజద్ ఉల్లా ఖాన్, డాక్టర్ భిక్షపతి, అమెరికా నుంచి వచ్చిన వెంకట్ మారోజు తదితరులు ప్రసంగించారు. దేవల్ల సమ్మయ్య మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి రాజకీయ అధికారం అత్యంత కీలకమని పేర్కొన్నారు. అంజద్ ఉల్లా ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీతో కలిసి పనిచేస్తామని, ఎన్నికల్లోనూ సహకరిస్తామని ప్రకటించారు.

**అమరవీరులకు నివాళి**

సభలో బెల్లి లలిత, మారోజు వీరన్న, కోనపురి సాంబశివుడు, గద్దర్, చాకలి ఐలమ్మ, కొండా లక్ష్మణ్ బాపూజి వంటి ఉద్యమకారులను మల్లన్న స్మరించారు. వారి పోరాట స్ఫూర్తిని యువత కొనసాగించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ సభలో భావోద్వేగ వాతావరణం నెలకొంది.

**భారీగా హాజరైన ప్రజలు**

ఈ బహిరంగ సభలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, వివిధ జిల్లాల కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సభ ప్రాంగణం జనసందోహంతో కిక్కిరిసిపోయింది. బీసీల రాజ్యాధికార సాధనే తమ ఉద్యమ ధ్యేయమని, రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని పార్టీ నాయకత్వం స్పష్టం చేసింది.

---

# భారత శాస్త్రవేత్తల ఘనత.. ప్రయోగశాలలో కృత్రిమ 'మాయ' సృష్టి

**ఐఐటీ బాంబే, ఐసీఎంఆర్ పరిశోధకుల కీలక ఆవిష్కరణ**

**ప్రయోగశాలలో 'ప్లాసెంటా ఆన్ చిప్' రూపకల్పన**

**గర్భిణులకు ఇచ్చే మందుల భద్రతపై అధ్యయనానికి మార్గం సుగమం**

**జంతు ప్రయోగాలకు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడనున్న నమూనా**

**గర్భధారణ సమస్యలపై పరిశోధనలకు ఎంతో ప్రయోజనకరం**

భారత వైద్య పరిశోధన రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ఐఐటీ బాంబే పరిశోధకులు, ఐసీఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఉమెన్స్ హెల్త్ సహకారంతో దేశీయంగా "ప్లాసెంటా ఆన్ చిప్" అనే పరికరాన్ని విజయవంతంగా అభివృద్ధి చేశారు. గర్భధారణ సమయంలో తల్లికి, గర్భస్థ శిశువుకు మధ్య వారధిగా పనిచేసే మానవ మాయ (ప్లాసెంటా) పనితీరును ఇది ప్రయోగశాలలో అనుకరిస్తుంది. ఈ సూక్ష్మ పరికరం నిర్మాణం చాలా సరళంగా ఉంటుంది. ఇందులో రెండు గదుల వంటి నిర్మాణం ఉండి, మధ్యలో ఒక పొర ఉంటుంది. ఒకవైపు మానవ మాయ కణాలను, మరోవైపు రక్తనాళాల కణాలను పెంచుతారు. దీని ద్వారా తల్లి నుంచి బిడ్డకు పోషకాలు, ఆక్సిజన్ ఎలా వెళ్తాయో, వ్యర్థాలు ఎలా బయటకు వస్తాయో అధ్యయనం చేయవచ్చు. హార్మోన్ల ఉత్పత్తి, ఔషధాల రవాణా వంటి కీలక ప్రక్రియలను ఈ పరికరం విజయవంతంగా నమూనా చేయగలిగింది. గర్భధారణ సమయంలో మాయపై నేరుగా పరిశోధనలు చేయడం నైతికంగా, భౌతికంగా చాలా కష్టం. ఈ నేపథ్యంలో, జంతువులపై ప్రయోగాలకు బదులుగా మానవ సంబంధిత




నమూనాతో అధ్యయనం చేసేందుకు ఈ ఆవిష్కరణ ఎంతగానో ఉపయోగపడుతుంది. గర్భిణులకు ఇచ్చే మందులు గర్భస్థ శిశువుపై ఎలాంటి ప్రభావం చూపుతాయో ముందుగానే అంచనా వేయడానికి, తద్వారా సురక్షితమైన చికిత్సలు అందించడానికి ఇది దోహదపడుతుంది. గర్భధారణలో ఎదురయ్యే సమస్యలపై లోతైన పరిశోధనలకు కూడా మార్గం సుగమం చేస్తుంది. ఐఐటీ బాంబేకి చెందిన ప్రొఫెసర్ అభిజిత్ మజుందార్, ఐసీఎంఆర్-ఎన్ఐఆర్‌డబ్ల్యూహెచ్‌కు చెందిన ప్రొఫెసర్ దీపక్ మోదీ ఈ పరిశోధనకు నేతృత్వం వహించారు. ఈ అధ్యయన వివరాలు ప్రఖ్యాత 'బయోఫ్యాబ్రికేషన్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

---

# గ్యాస్ సరఫరాపై అత్యవసర ఆంక్షలు ఎత్తివేసిన కేంద్రం

**సహజవాయువు సరఫరాపై అత్యవసర ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేత**

**హర్మూజ్ జలసంధి మీదుగా ఎల్ఎన్‌జీ నౌకల రాకపోకలు తిరిగి ప్రారంభం**

**పశ్చిమాసియా సంక్షోభం కారణంగా మార్చి 9న ఈ ఆంక్షలు విధింపు**

**తాజా నిర్ణయంతో పరిశ్రమలు, గ్యాస్ వినియోగదారులకు ఉపశమనం**

సహజవాయువు సరఫరాపై విధించిన అత్యవసర ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. పశ్చిమాసియా నుంచి హర్మూజ్ జలసంధి ద్వారా ద్రవీకృత సహజవాయువు (ఎల్ఎన్‌జీ) రవాణా తిరిగి సాధారణ స్థితికి చేరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ శనివారం ప్రకటించింది. ఈ మేరకు 'నేచురల్ గ్యాస్ (సరఫరా నియంత్రణ) ఆర్డర్, 2026'ను సవరించినట్లు తెలిపింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా హర్మూజ్ జలసంధి మార్గంలో ఎల్ఎన్‌జీ నౌకల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో సరఫరా సంస్థలు 'ఫోర్స్ మేజర్' ప్రకటించాయి. ఈ నేపథ్యంలో, ఈ ఏడాది మార్చి 9న కేంద్రం అత్యవసర నిబంధనలను అమల్లోకి తెచ్చింది. దేశీయ గ్యాస్, దిగుమతి చేసుకున్న ఎల్ఎన్‌జీని గృహ అవసరాల (పీఎన్‌జీ), రవాణా రంగం (సీఎన్‌జీ), ఎల్పీజీ ఉత్పత్తి, ఎరువుల కర్మాగారాల వంటి కీలక రంగాలకు మాత్రమే కేటాయించింది. పెట్రోకెమికల్స్, విద్యుత్ ప్లాంట్ల వంటి ప్రాధాన్యత లేని రంగాలకు సరఫరాలో కోతలు విధించింది. ప్రస్తుతం




పశ్చిమాసియాలో కాల్పుల విరమణ అమలు, శాంతి చర్చలు జరుగుతుండటంతో పరిస్థితులు చక్కబడ్డాయని, సముద్ర మార్గంలో రవాణా సాధారణ స్థితికి చేరుకుందని మంత్రిత్వ శాఖ వివరించింది. అందుకే, అత్యవసర చర్యలు ఇక అవసరం లేదని పేర్కొంది. సంక్షోభ సమయంలో విధించిన మూడు అత్యవసర నిబంధనల్లో ఇది చివరిది. ఇప్పటికే రిఫైనరీలు ఎల్పీజీ ఉత్పత్తిని పెంచాలన్న ఆదేశాలను, బల్క్ డీజిల్ అమ్మకాలపై ఆంక్షలను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. తాజా నిర్ణయంతో పరిశ్రమలు, సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు, ఇతర వినియోగదారులపై ఒత్తిడి తగ్గనుంది. ఇకపై గ్యాస్ కేటాయింపులు సాధారణ వాణిజ్య ఒప్పందాల ప్రకారం కొనసాగుతాయి.



### హర్మూజ్ లో ప్రయాణించే నౌకలకు రుసుం..
## మిత్రదేశాలకు ఇరాన్ రాయితీ!

ప్రపంచ ఇంధన వాణిజ్యంలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిలో ప్రయాణించే వాణిజ్య నౌకలపై సేవా రుసుములు వసూలు చేయనున్నట్లు ఇరాన్ ప్రకటించింది. అమెరికాతో కుదుర్చుకున్న 60 రోజుల ఉచిత ప్రయాణ ఒప్పందం ముగిసిన తర్వాత ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. అయితే, కష్టకాలంలో తమకు మద్దతుగా నిలిచిన స్నేహపూర్వక దేశాలకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తామని తెలిపింది. చైనాలోని ఇరాన్ రాయబారి అబ్దొల్‌రెజా రహ్మానీ ఫజ్లీ శనివారం బీజింగ్‌లో జరిగిన వరల్డ్ పీస్ ఫోరంలో ఈ వివరాలు వెల్లడించారు. ఈ రుసుములను టోల్ ఫీజుగా పరిగణించరాదని, నౌకల భద్రత, ట్రాఫిక్ పర్యవేక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి సేవలు అందించినందుకు మాత్రమే వసూలు చేస్తున్నామని ఆయన వివరించారు. ఈ కొత్త ఏర్పాట్ల కోసం ఒమన్‌తో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. "హర్మూజ్ మా ప్రాదేశిక జలాల్లో భాగం కాబట్టి, మేము కచ్చితంగా సేవా రుసుములను వసూలు చేస్తాం" అని ఆయన అన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో అమెరికా-ఇరాన్ మధ్య జరిగిన యుద్ధం తర్వాత ఇరు దేశాల మధ్య సయోధ్య కుదిరింది. ఇందులో భాగంగా 60 రోజుల పాటు హర్మూజ్ జలసంధిలో నౌకల ఉచిత ప్రయాణానికి జూన్ మధ్యలో ఒప్పందం కుదిరింది. అయితే, ఈ జలసంధిలో ఎలాంటి రుసుములను అంగీకరించబోమని, అంతర్జాతీయ నౌకాయానానికి స్వేచ్ఛగా అందుబాటులో ఉండాలని అమెరికా వాదిస్తోంది. యుద్ధ సమయంలో ఇరాన్ ఈ జలసంధిని మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడి ధరలు పెరిగాయి. కాల్పుల విరమణ తర్వాత రాకపోకలు పునఃప్రారంభమయ్యాయి. ఇరాన్ తాజా నిర్ణయం ప్రపంచ షిప్పింగ్ ఖర్చులు, చమురు ధరలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని అంతర్జాతీయ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.

---

## ఖవాజా ఆసిఫ్ కు మతిస్థిమితం తప్పింది
### ::: పాక్ మంత్రి వ్యాఖ్యలకు భారత్ కౌంటర్

**మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారంపై పాక్ మంత్రి అనుమానాలు**

**పాక్ మంత్రి ఖవాజా ఆసిఫ్‌ను మానసిక రోగిగా అభివర్ణించిన భారత్**

**అసూయతోనే పాక్ మంత్రి అర్థంలేని వ్యాఖ్యలు చేస్తున్నారని కౌంటర్**

**పర్యావరణ పరిరక్షణకు మోదీ సేవలకు గాను ఈ అవార్డు ప్రదానం**



ప్రధాని నరేంద్ర మోదీకి సీషెల్స్ అత్యున్నత పర్యావరణ పురస్కారం లభించడంపై పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఆయనో మానసిక రోగి అని, మతిస్థిమితం లేని వ్యక్తి అని విమర్శించింది. పాకిస్థాన్‌లోని ప్రస్తుత దివాలాకోరు పరిస్థితులకు ఆయన మంత్రి పదవే నిదర్శనమని భారత ప్రభుత్వ వర్గాలు ఘాటుగా బదులిచ్చాయి. దీనిపై ప్రభుత్వ వర్గాలు స్పందిస్తూ.. "ఖవాజా ఆసిఫ్‌కు మానసికస్థితి సరిగా లేదనేది అందరికీ తెలిసిన విషయమే. అలాంటి వ్యక్తికి మంత్రి పదవి ఇవ్వడం నేటి పాకిస్థాన్ పరిస్థితికి అద్దం పడుతోంది. ఆయనకు వేరే పనేమీ లేనట్టుంది. అందుకే తనకు ఏమాత్రం అవగాహన లేని విషయాలపై అర్థంలేని వ్యాఖ్యలు చేస్తూ కాలక్షేపం చేస్తున్నారు. ద్వేషపూరిత ప్రసంగాలు చేసే వ్యక్తికి అసూయ అనేది చాలా ప్రమాదకరం" అని పేర్కొన్నాయి. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి కృషి చేసినందుకు గాను ప్రధాని మోదీకి జూన్ 28న సీషెల్స్ ప్రభుత్వం 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్' అనే అత్యున్నత పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఈ అవార్డుపైనే ఖవాజా ఆసిఫ్ అనుమానాలు వ్యక్తం చేశారు. కాగా, ఈ పురస్కారాన్ని పర్యావరణ పరిరక్షణకు కట్టుబడిన అన్ని దేశాలకు అంకితమిస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్, మిషన్ లైఫ్, ఏక్ పేడ్ మా కే నామ్ వంటి కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది. గతంలో కూడా మోదీకి పర్యావరణ సేవలకు గాను పలు అంతర్జాతీయ పురస్కారాలు లభించాయి. 2018లో ఐక్యరాజ్యసమితి 'ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్' అవార్డును, సియోల్ శాంతి బహుమతిని ప్రదానం చేసింది. ఈ ఏడాది మే నెలలో ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) అత్యున్నత పురస్కారం 'అగ్రికోలా మెడల్'ను కూడా ఆయన అందుకున్నారు.

---

## పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పీవోకేలో ప్రజా ఉద్యమం..
## రోడ్లపైకి వేలాది మంది.. కాల్పుల్లో ఒకరి మృతి!

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో పాకిస్థాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజా ఉద్యమం ఉగ్రరూపం దాల్చింది. తమపై విధిస్తున్న ఆంక్షలను ఎత్తివేయాలని, కమ్యూనికేషన్ సేవలను పునరుద్ధరించాలని, ఆహారం, మందుల సరఫరాను నిరంతరాయంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం వేలాది మంది ప్రజలు వీధుల్లోకి వచ్చారు. దాంతో పాటు గతంలో కుదిరిన 38 అంశాల లిఖితపూర్వక ఒప్పందాన్ని అమలు చేయాలని, అరెస్ట్ చేసిన తమ నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జమ్మూకశ్మీర్ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) నేతృత్వంలో జూలై 3, 4 తేదీల్లో ప్రారంభమైన ఈ నిరసనలు ఇప్పుడు పతాక స్థాయికి చేరుకున్నాయి. యాక్షన్ కమిటీ పిలుపు మేరకు ముజఫరాబాద్, రావలకోట్, మీర్పూర్, దాద్యాల్, దేరకోట్, జీరో పాయింట్, తియాత్రీ నోట్, సరోసా ప్రాంతాల్లో భారీగా ప్రజలు గుమిగూడారు. అన్బ ప్రాంతంలో ప్రదర్శనకారులపై పోలీసులు, రేంజర్స్ బలగాలు టియర్ గ్యాస్ షెల్లింగ్ జరపడంతో పాటు కాల్పులకు తెగబడ్డాయి. ఈ కాల్పుల్లో మహ్మద్ యాకూబ్ అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు. కాల్పులు, టియర్ గ్యాస్ కారణంగా మరో నలుగురు యువకులు కూడా గాయపడినట్లు స్థానిక వర్గాలు తెలిపాయి. యాక్షన్ కమిటీ నాయకుడు షౌకత్ నవాజ్ మీర్ సహా అరెస్టయిన వారందరినీ విడుదల చేయాలని, మృతదేహాలను కుటుంబాలకు అప్పగించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ఉగ్రవాద నిరోధక చట్టం కింద 'జాక్' సంస్థపై పాక్ ప్రభుత్వం నిషేధం విధించిన తర్వాత భద్రతా దళాలు పీవోకే వ్యాప్తంగా ఉక్కుపాదం మోపాయి. సీనియర్ నాయకుడు షౌకత్ నవాజ్ మీర్‌తో పాటు 600 మందికి పైగా కార్యకర్తలు, రాజకీయ నాయకులను అరెస్ట్ చేశారు. పీఓకేలోని ప్రధాన పట్టణాలకు ఆహారం, పిండి, అత్యవసర మందుల సరఫరా నిలిచిపోయేలా పాక్ అధికారులు కృత్రిమ ఆర్థిక దిగ్బంధాన్ని విధించారని స్థానిక నిరసనకారులు, సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

వాయిస్ టుడే
జనగళం - మననేత్రం
సోమవారం, జూలై 6, 2026

# బీఆర్ఎస్ నేతలను ముందస్తుగా అదుపులోకి తీసుకున్న పోలీసులు



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జులై-05 వాయిస్ టుడే : కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన కన్నెపల్లి పంప్‌హౌజ్‌లోని పంపులను వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం కన్నెపల్లి పంప్‌హౌజ్ సందర్శనకు వెళ్లనున్న నేపథ్యంలో, పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.ఈ క్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ బోయిని రాజమల్లయ్య, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, మాజీ ఎంపీటీసీ సూర శ్యామ్, బీఆర్ఎస్ యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్ గాజుల అరుణ్ కుమార్‌తో పాటు పలువురు పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.కన్నెపల్లి పంప్‌హౌజ్‌కు వెళ్లకుండా అడ్డుకునేందుకే ఈ చర్యలు చేపట్టారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించడంలో కీలకమైన కాళేశ్వరం ప్రాజెక్టు పంపులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన కార్యక్రమాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని వారు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకురావాలనే ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు అధికార యంత్రాంగాన్ని ఉపయోగిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు, ప్రజలకు ప్రయోజనం చేకూరేలా కన్నెపల్లి పంప్‌హౌజ్ పంపులను వెంటనే ప్రారంభించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ముందస్తు చర్యలు అరెస్ట్ చేయడం జరిగింది..

# సీఎంను కలిసిన శంకర్‌నాయక్



### తాండల అభివృద్ధికి నిధుల కోసం వినతి

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా జూలై: 5 : జడ్చర్ల; నవాబుపేట్:రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శనివారం మిడ్జిల్ మండల పర్యటన సందర్భంగా రాష్ట్ర ఉపసర్పంచుల ప్రధాన కార్యదర్శి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మండలంలోని ఊరంచు తాండాకు చెందిన శంకర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మండలంలోని తాండల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించాలని,గ్రామపంచాయతీలకు తగిన ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు. తండాలో రహదారులు,తాగునీటి సౌకర్యం,డ్రైనేజీ,విద్యుత్,కమ్యూనిటీ భవనాలు వంటి ప్రాథమిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.శంకర్ నాయక్, సీఎం రేవంత్ రెడ్డి వినతి పత్రం అందజేశారు సానుకూలంగా స్వీకరించి,తాండల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,సమస్యలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డికి శంకర్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ

### చిన్నారుల క్రీడా సామాగ్రి సైతం అందజేత..

### జన్మదినం సందర్భంగా
### వాసవి క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ వట్టం రతన్ గుప్తా దాతృత్వం

మక్తల్ జూలై 05 వాయిస్ టుడే ప్రతినిధి : మక్తల్ పట్టణంలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాల విద్యార్థులకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా నోట్ బుక్స్, పెన్నుల ను ప్రముఖ వ్యాపారవేత్త వట్టం రతన్ కుమార్ గుప్తా పంపిణీ చేశారు. 47వ జన్మదినం సందర్భంగా పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నోట్ బుక్స్ పెన్నుల తో పాటు... వేలాది రూపాయల విలువ చేసే చిన్నారుల క్రీడా సామాగ్రి ని అందించారు. ప్రతి ఏటా జన్మదినం సందర్భంగా విద్యార్థులకు సేవ చేస్తుంటారని, తాను చదువుకున్న పాఠశాలలో వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వట్టం రతన్ సతీమణి వట్టం అనూష, వట్టం పుష్పవతి, వట్టం నిక్షయ, వట్టం సత్యరవి , కుటుంబ సభ్యులు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు హరిక్రిష్ణ, కార్యదర్శి కొత్త ఆంజనేయులు,వనిత క్లబ్



అధ్యక్షురాలు ప్రసన్న,సెక్రెటరీ కౌకుంట్ల నందిని,అంజయ్య ఆచారి, పాఠశాల కమిటీ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ , కార్యదర్శి రవీందర్ , సమితి సభ్యులు చిట్యాల ఆంజనేయులు, ప్రధాన ఉపాధ్యాయుడు కుర్మయ్య, పాఠశాల ఆచార్య మాతాజీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యం

### హుజూర్ నగర్ పట్టణంలో భారీ కార్డెన్ సెర్చ్

### సరైన పత్రాలు లేని,51 వాహనాలు సీజ్: కోదాడ డీఎస్పీ : శ్రీనివాసరెడ్డి



హుజూర్ నగర్, జులై 05 (వాయిస్ టుడే ప్రతినిధి) : శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా హుజూర్‌నగర్ పట్టణంలో పోలీసులు ఆదివారం తెల్లవారుజామున భారీ కార్డెన్ సెర్చ్ నిర్వహించారు, కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు, ఎస్ఐ నరేష్ నేతృత్వంలో ఉదయం 4:00 గంటలకు హుజూర్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో ఈ తనిఖీలు ప్రారంభమయ్యాయి. సుమారు 100 మంది పోలీసు సిబ్బందితో కాలనీ ని చుట్టుముట్టి ప్రతి ఇంటినీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ లేని 51 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**సీజ్ చేసిన వాహనాల వివరాలు**

మోటార్ సైకిళ్లు 42 , ఆటోలు 08, టాటా ఏస్ 01, ?మొత్తం 51 వాహనాలు సీజ్ చేశారు. తనిఖీలో అనుమానితుల వివరాలను సేకరించి, రౌడీషీటర్లు, పాత నేరస్థుల కదలికలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, అనుమానిత వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు, నేరాలను అరికట్టేందుకు ఈ కార్డెన్ సెర్చ్ చేపట్టినట్లు వెల్లడించారు. వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు సంబంధించిన ఒరిజినల్ పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్ధరాత్రి తర్వాత అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులపై నిఘా పెట్టామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ చరమంద రాజు హెచ్చరించారు. ఉదయం 8 గంటల వరకు కొనసాగిన ఈ కార్డెన్ సెర్చ్‌తో అంబేద్కర్ కాలనీలో ఒక్కసారిగా కలకలం రేపింది. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. తమ వాహనాలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ పత్రాలను పోలీసులకు చూపిస్తే సీజ్ చేసిన వాహనాలను అప్పగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు చలి కంటి నరేష్, శ్రీకాంత్ గౌడ్, నవీన్ కుమార్, పరమేష్, ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# ఆవుల రాజిరెడ్డి చొరవతో 4 లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు

### బాధితురాలికి ఎల్ఓసి అందించిన సిరిపుర గ్రామ సర్పంచ్ భూపాల్‌రెడ్డి

వాయిస్ టుడే నర్సాపూర్ : నియోజకవర్గంలో హత్నూర మండలం సిరిపురం గ్రామానికి చెందిన నీరుడి మధులత అనే రోగికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి కృషితో నాలుగు లక్షల 50 వేల ఎల్ఓసిని సర్పంచ్ భూపాల్ రెడ్డి చేతులు మీదుగా అందజేశారు. అనారోగ్యానికి గురైన మధులత అంజిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ సిరిపురం గ్రామానికి చెందిన మధులత కు మెరుగైన వైద్యం కోసం రాజిరెడ్డి ప్రభుత్వం నుండి ఎల్ఓసి అందించారాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ టెక్మల మల్లేష్, వార్డు సభ్యులు పుట్టి వీరేశం, శ్రీకాంత్ రెడ్డి, కుల్చల్మే లక్ష్మణ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బిక్షపతి గౌడ్, రవీందర్ రెడ్డి, పెద్ద గొల్ల శ్రీనివాస్, గౌరగొని సతీష్ గౌడ్, అంగడిపేట కుమార్, చాకలి దుర్గేష్, మరియు ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.



# రామాంజనేయ ట్రాక్టర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జులై-05 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామంలోని అడ్డరోడ్డు సమీపంలో ఉన్న దారి మైసమ్మ తల్లి ఆలయంలో రామాంజనేయ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైసమ్మ తల్లి ఆలయం ముందు పట్నం వేసి, బైండ్లవారు సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు, నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, దారి వెంట ప్రయాణించే వాహనదారులు క్షేమంగా ప్రయాణించాలని, మైసమ్మ తల్లి అనుగ్రహం అందరిపై ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, గోదాములు ధాన్యంతో నిండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ మైసమ్మ తల్లిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి, రామాంజనేయ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రం రమణా రెడ్డి, ఉపాధ్యక్షుడు బొప్పనపల్లి పోచమల్లు, ప్రధాన కార్యదర్శి దాసరి రాజిరెడ్డి, ప్రజాప్రతినిధులు, ట్రాక్టర్ డ్రైవర్లు, యూనియన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### గర్రెపల్లి వేదికగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా
# సీనియర్ వాలీబాల్ టోర్నమెంట్
### ఆర్గనైజర్ కన్న రమేష్, డాక్టర్ కస్తూరి లక్ష్మారెడ్డి

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా జూలై-05 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి జిల్లా ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆర్గనైజర్ లు కన్నా రమేష్ డాక్టర్ కస్తూరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ టోర్నమెంట్‌కు పలువురు దాతలు ఆర్థిక సహకారం అందించారు. ముఖ్యంగా అసంపల్లి శ్రీనివాస్, పడాల అజయ్ గౌడ్, నర్సయ్య పల్లి సర్పంచ్ తిరుమల్ రావు, కస్తూరి లక్ష్మారెడ్డి తమ వంతు సహకారాన్ని అందించి టోర్నమెంట్ విజయవంతానికి తోడ్పడ్డారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవన విధానం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఇలాంటి క్రీడా పోటీలు యువ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలను కల్పిస్తాయని అభిప్రాయపడ్డారు. టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన దాతలు, నిర్వాహకులు, క్రీడాకారులు గ్రామస్థులకు వారు అభినందనలు తెలిపారు. మ్యాచ్‌లో విజేతగా నిలిచిన జట్టుతో పాటు రన్నరప్ జట్టును నిర్వాహకులు ఘనంగా సత్కరించి వాలీబాల్ క్రీడల లో గెలుపొందిన టీం లకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా క్రీడాకారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ సర్క్యులర్ కై నేడు ధర్నా

### టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షులు షేక్ మౌలాలి



వేములపల్లి,జూలై 5 (వాయిస్ టుడే)నల్లగొండ జిల్లాలో జర్నలిస్టుల కుటుంబ సభ్యుల పిల్లల పాఠశాల విద్య కోసం ఫీజు రాయితీ సర్క్యులర్ జారీ చేయడంలో విద్యాశాఖ నిర్లక్ష్యన్ని నిరసిస్తూ ఈనెల 6వ తేదీన సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్, మండలవిద్యాధికారి కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టి నిరసన తెలియజేసి అధికారులకు వినతిపత్రం అందజేయనున్నట్లు టియుడబ్ల్యూజె - ఐజేయు మండలఅధ్యక్షుడు షేక్ మౌలాలి తెలిపారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూటియుడబ్ల్యూజె - ఐజేయుఆధ్వర్యంలోరాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కలెక్టరేట్, లో డిఆర్ఓకు, జిల్లా విద్యాశాఖ అధికారికి జూన్ 5వ న వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. పాఠశాలలు ప్రారంభమై 20 రోజులు కావస్తున్నప్పటికీ ఫీజు రాయితీ సర్క్యులర్ ఇవ్వడంలో కాలయాపన చేస్తున్నారన్నారు.రాష్ట్రంలోని అనేక జిల్లాలలో సర్క్యులర్ ఇవ్వగా, నల్లగొండ జిల్లాలో మాత్రం కమిషనరేట్ నుంచి అనుమతి రావాలంటూ జిల్లా విద్యాశాఖ అధికారులు పేర్కొనడం శోచనియమన్నారు. సర్క్యులర్ జారీ అయ్యేవరకు టియుడబ్ల్యూజే -ఐ జే యు ఆధ్వర్యంలో దశలవారిగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామనిఅయన స్పష్టం చేశారు. సోమవారం ఉదయం 9 గంటలకు మండల కేంద్రంలోని తహశీల్దార్, మండల విద్యాధికారి కార్యాలయాల ఎదుట నిర్వహించే ధర్నా కార్యక్రమంలో మండలంలోని జర్నలిస్టులతో పాటు టియుడబ్ల్యూజే సభ్యులందరుపాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# న్యూ లక్ష్మీపురంలో నిరంతరాయంగా ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ దరఖాస్తుల నమోదు

### గ్రామ ప్రజలకు అందుబాటులో
### ఉంటూ సేవలు అందిస్తున్న వార్డు సభ్యులు మహ్మద్ నజీర్
### నజీర్ సేవలను అభినందిస్తున్న గ్రామస్తులు





ముదిగొండ మండలం జూలై 5 వాయిస్ టుడే : న్యూ లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు గ్రామ ప్రజల కోసం ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ దరఖాస్తుల భర్తీ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆదివారం ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిరంతరాయంగా ఈ దరఖాస్తులను పూర్తి చేస్తున్నారు.అలాగే ప్రతి రోజు ఉన్న సమయంలో అందుబాటులో ఉంటున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ బిఎల్ఏ,6వ వార్డు సభ్యులు మహ్మద్ నజీర్ ప్రత్యేక చొరవ తీసుకుని విరామం లేకుండా సేవలు అందిస్తున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ఆయన నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, దరఖాస్తుల పూర్తికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ నిబద్ధతతో పనిచేస్తున్నారు.సమయం ఏదైనా సరే, నిత్యం ప్రజల సమస్యల పరిష్కారానికి, సేవలకు అందుబాటులో ఉంటున్న మహ్మద్ నజీర్ కృషిని న్యూ లక్ష్మీపురం గ్రామస్తులు, బిఆర్ఎస్ పాలక వర్గం, సర్పంచ్ సలీమా ఖాసీం ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

# ఖమ్మంలో జనసేన శంఖారావం.. జూలై 12న భారీ ఆత్మీయ సమావేశం

### పెద్ద ఎత్తున పాల్గొని

### విజయవంతం చేయండి: జిల్లా ఇన్‌చార్జ్ మిర్యాల రామకృష్ణ



ఖమ్మం, జూలై 5:లి ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని ఈ నెల 12వ తేదీన కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ మిర్యాల రామకృష్ణ తెలిపారు. ఆదివారం ఖమ్మంలోని జీఎస్ఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నట్లు వెల్లడించారు. పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, ప్రజా సమస్యలపై పోరాట కార్యక్రమాలు, జిల్లాలో చేపట్టనున్న రాజకీయ, ప్రజా ఉద్యమ కార్యాచరణపై సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తారని తెలిపారు. ఈ సమావేశానికి జనసేన పార్టీ జనరల్ సెక్రటరీ తాళ్లూరి రామ్, రాష్ట్ర ఇన్‌చార్జ్ శంకర్ గౌడ్, పార్టీ వైస్ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి సాగర్‌తో పాటు రాష్ట్రస్థాయి నాయకులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరాభిమానులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని మిర్యాల రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు యువ నాయకులు, యువత జనసేన పార్టీలో చేరనున్నారని, జిల్లాలో పార్టీ విస్తరణకు ఈ సమావేశం కీలక వేదికగా నిలుస్తుందని ఆయన తెలిపారు. అనంతరం జూలై 12న నిర్వహించనున్న ఆత్మీయ సమావేశానికి సంబంధించిన ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కమిటీ సభ్యులు రాము యాదవ్, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నరేష్, అశ్వారావుపేట ఇన్‌చార్జ్ దేగల రాము, కొత్తగూడెం టౌన్ అధ్యక్షుడు సాదిక్, జనసేన యువజన నాయకుడు పుదారి శ్యామ్, చిరంజీవి ఫ్యాన్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విల్సన్ బాబు, పాల్వంచ మండల ఇన్‌చార్జ్ బ్రహ్మం, పార్టీ నాయకులు కట్ట రామకృష్ణ, అంకబాబు, ఆళ్ల నరేష్, ఉసికల రమేష్, తాటికొండ వేణు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాంత అవగాహనతోనే ప్రజా ఉద్యమాలు బలోపేతం

### కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



తొర్రూరు, జులై 5 వాయిస్ టుడే : సిద్ధాంత అవగాహనతోనే ప్రజా ఉద్యమాలు బలోపేతం అవుతాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం స్థానిక లయన్స్ భవన్‌లో సీపీఐ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభ సందేశం అందించారు. శిక్షణ తరగతులకు హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి సిద్ధాంతపరమైన అవగాహన, క్రమశిక్షణతో కూడిన రాజకీయ చైతన్యం అవసరమని అన్నారు. పార్టీ నాయకులు సమాజంలోని మారుతున్న పరిస్థితులను అధ్యయనం చేస్తూ ప్రజల పక్షాన ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి నరేంద్ర మోడీ సర్కార్ అయోధ్య రామాలయాన్ని ఎన్నికల కోసం వాడుకొని ఆలయం నిర్మించిన తర్వాత భక్తులు ఇచ్చినటువంటి విలువైనటువంటి కానుకలు డబ్బులు వెండి ఇటికలతో సహా అక్రమంగా ట్రస్ట్ పేరుతోటి కాల్ చేస్తున్న కూడా పట్టించుకోకపోవడం ఇదేనా హిందుత్వం అని ప్రశ్నించారు చివరకు ఆర్టిఏ ఆక్ట్ కింద సమాచారం అడిగినా కూడా ఇవ్వకుండా ప్రభుత్వ పరిధిలో లేదని అది ట్రస్ట్ అని దాంట్లో యూపీ ప్రభుత్వం గానీ కేంద్రం గాని తలదోష బోధని మాట్లాడడం దొంగలకు కొమ్ము కాయడమేనని అన్నారు ప్రజలు గమనించి భక్తులే ఇప్పుడు తిరగబడతా ఉన్నారని తక్షణమే అయోధ్య రామ మందిరంతో సహా కేదార్నాథ్లో కూడా అవినీతి జరిగినట్టు వస్తున్నటువంటి నేపథ్యంలో వీటిపైన విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం తెలుసా గాని కేంద్ర ప్రభుత్వం గానీ యూపీ ప్రభుత్వం గానీ అవినీతి జరిగిన ట్రస్ట్ చైర్మన్ తో సహా సభ్యుల పైన కఠిన చర్యలు తీసుకొని అవినీతి తమను కక్కించకపోతే సిపిఐ దేశవ్యాప్త ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు సిపిఐ పార్టీ పూనుకో పోతా ఉన్నది అనంతరం వివిధ అంశాలపై రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. 'మార్క్సిజం -- సమకాలీన సమాజంలో దాని ప్రాధాన్యత' అంశంపై కామ్రేడ్ మధుకర్, 'తీవ్ర ఆర్థిక సంక్షోభంలో భారతదేశం -- పర్యవసానాలు' అంశంపై కామ్రేడ్ బీఎస్ఆర్ మోహన్ రెడ్డి, 'మతం, మతోన్మాదం -- లౌకికవాదం -- కేంద్రంలో అమలవుతున్న హిందుత్వ ఎజెండా' అంశంపై కామ్రేడ్ ఉమా మహేష్ బోధనలు నిర్వహించి నాయకులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయ్ సారధి, జిల్లా సహాయ కార్యదర్శిలు బి. అజయ్ సారధి, నల్లు సుధాకర్, రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ మాజీ సభ్యులు తమ్మెరా విశ్వేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మామిడ్ల సాంబా లక్ష్మి, పెరుగు కుమార్, వరిపెల్లి వెంకన్న, చింతకుంట్ల వెంకన్న, రేషపల్లి నవీన్, పాండురంగా చారి, నెల్లూరి నాగేశ్వరావు, తొర్రూర్ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శిలు గణపురం లక్ష్మణ్, పెరబోయిన కిరణ్, జిల్లాలోని వివిధ మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ తనిఖీ చేసిన రైల్వే బోర్డు చైర్మన్

**రూ.597.68 కోట్లతో నిర్మిస్తున్న యూనిట్ పనుల పురోగతిని పరిశీలన**

**జనగాం అమృత్ స్టేషన్,చర్లపల్లి టెర్మినల్,ఇరిసెట్--సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తనిఖీలు**

**రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల సౌకర్యాలపై ఆరా**

**'కవచ్ 4.0' అమలు,స్వదేశీ యాంటీ-కొలిజన్ వ్యవస్థ పనితీరుపై అధికారులతో సమీక్ష**

**దక్షిణ మధ్య రైల్వే అధికారులతో జోన్ పనితీరుపై సవివర సమీక్షా సమావేశం**



కాజీపేట, జూలై 5(వాయిస్ టుడే): రైల్వే బోర్డు చైర్మన్, ముఖ్య కార్యనిర్వాహణాధికారి (సీఈఓ) సతీష్ కుమార్ ఆదివారం దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని కాజీపేట రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, చర్లపల్లి టెర్మినల్, జనగాం అమృత్ స్టేషన్, ఇండియన్ రైల్వేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్ అండ్ టెలికమ్యూనికేషన్స్ (ఇరిసెట్), సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లలో విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్‌తో పాటు పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. కాజీపేట రైల్వే స్టేషన్‌లో అమృత్ స్టేషన్ పథకం కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రయాణికుల సౌకర్యాలను పరిశీలించిన అనంతరం రూ.597.68 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను సందర్శించారు. అక్కడ నిర్మాణ పురోగతిపై అధికారుల నుంచి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మెయిన్ షెడ్, బోగీ షాప్, పెయింట్ షాప్, వీల్ షాప్, టెస్టింగ్ షాప్‌లను పరిశీలించి పనుల నాణ్యతపై సూచనలు చేశారు. మీడియాతో మాట్లాడుతూ ఈ యూనిట్ ద్వారా ఆధునిక రోలింగ్ స్టాక్, నెక్స్ట్ జనరేషన్ రైల్వే కోచ్‌ల తయారీతో పాటు నిర్వహణకు కూడా ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. అనంతరం కాజీపేట నుంచి చర్లపల్లి వరకు రైలు మార్గాన్ని తనిఖీ చేసిన సతీష్ కుమార్, జనగాం అమృత్ స్టేషన్‌లో కొనసాగుతున్న పునరాభివృద్ధి పనులు, ప్రయాణికుల సౌకర్యాలు, సర్క్యులేటింగ్ ఏరియాను పరిశీలించారు. చర్లపల్లి టెర్మినల్‌లో ట్రాక్‌లు, యార్డ్, పాయింట్లు అండ్ క్రాసింగ్‌లు, ఇతర సౌకర్యాలను తనిఖీ చేయడంతో పాటు ట్రాక్‌మెన్, గ్యాంగ్‌మెన్‌లతో మాట్లాడి వారి విధుల గురించి తెలుసుకున్నారు. ఇరిసెట్ మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో స్వదేశీ యాంటీ-కొలిజన్ వ్యవస్థ 'కవచ్ 4.0' అమలు తీరును సమీక్షించిన ఆయన సంబంధిత అధికారులతో సాంకేతిక అంశాలపై చర్చించారు. అనంతరం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం ప్రధాన కార్యాలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్, ఇతర సీనియర్ అధికారులతో జోన్ పనితీరుపై సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించి, రైల్వే అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీశారు.



## కవి డా. పెరుక రాజుకు

## ఎన్టీఆర్ స్మారక కవితా పురస్కారం- 2026

తెలుగు భాషా సంరక్షణను ధ్యేయంగా చేసుకుని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కవులను ఒకే వేదికపైకి తీసుకువస్తున్న జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ విశ్వ సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో, నటసార్వభౌముడు, ప్రజానాయకుడు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా నిర్వహించిన "సాహితీ తారకం" జాతీయ కవితల పోటీ విజయవంతంగా నిర్వహించబడింది. తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ స్మృతులను అక్షరార్చనగా మలిచే లక్ష్యంతో దేశ విదేశాల నుంచి అనేక మంది కవులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. నటనలో నవయుగ వైతాళికుడిగా, పాలనలో పేదల పెన్నిధిగా, తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానాయకుడు ఎన్టీఆర్ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే విశిష్టమైన కవితలు ఈ పోటీలో సమర్పించబడ్డాయి.

# కాళేశ్వరం వైఫల్యంపై కేటీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**తలకిందులుగా తపస్సు చేసిన మరో 10 ఏళ్లు ప్రజలు మిమ్మల్ని నమ్మారు**

**ప్రజాధనాన్ని వృథా చేసిన బాధ్యత నుంచి BRS నేతలు తప్పించుకోలేరు**

**వరంగల్ పశ్చిమన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**



హనుమకొండ, జూలై 5 (వాయిస్ టుడే): కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తీరుపై వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలు, ప్రాజెక్టు వైఫల్యం, రాష్ట్ర ఖజానాపై పడిన భారీ భారం వంటి అంశాలపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మాజీ ముఖ్యమంత్రికి ఉందని పేర్కొన్నారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన అతిపెద్ద ప్రాజెక్టు విషయంలో జరిగిన తప్పిదాలపై కనీస పశ్చాత్తాపం కూడా లేకుండా వ్యవహరించడం బాధాకరమని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన, అమలు, నిర్వహణలో చోటుచేసుకున్న లోపాలకు బాధ్యత వహిస్తూ ముందుగా తెలంగాణ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం ప్రాజెక్టును సందర్శించడం ద్వారా ప్రజలు జరిగిన నష్టాన్ని మర్చిపోతారని భావించడం అవాస్తవమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని, ఆ ప్రభావాన్ని తెలంగాణ ప్రజలు ఇప్పటికీ అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. అప్పుల భారం, ఆర్థిక అవ్యవస్థ, అభివృద్ధి పేరుతో జరిగిన వ్యయ విధానాల కారణంగా రాష్ట్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ప్రజలు మరచిపోలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములమని చెప్పుకునే నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు. ప్రజలు ఇప్పటికే బీఆర్ఎస్ పాలనకు ప్రజాస్వామ్య పద్ధతిలో స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ఆ తీర్పు వెనుక ఉన్న కారణాలను ఆ పార్టీ నాయకత్వం ఇప్పటికైనా అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకత, బాధ్యతాయుత పాలనతో రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తోందని, గత పాలనకు, నేటి పాలనకు మధ్య ఉన్న తేడాను తెలంగాణ ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలను మరోసారి భావోద్వేగాలతో లేదా ప్రచారంతో మభ్యపెట్టే ప్రయత్నాలు విజయవంతం కావని, తెలంగాణ ప్రజలు వాస్తవాలను అర్థం చేసుకునే స్థాయిలో ఉన్నారని అన్నారు.



## టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవికుమార్‌ను సత్కరించిన నేతలు

మక్తల్ జులై 5 వాయిస్ టుడే ప్రతినిధి : మక్తల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వరుసగా మూడోసారి ఎంపికైన అలుకూరి రవికుమార్ ను... ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు తో పాటు మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, అన్ని వార్డుల కౌన్సిలర్ లు, మార్కెట్ డైరెక్టర్ లు, కీలక నాయకులు, కాంగ్రెస్ అన్ని విభాగాల కు చెందిన ప్రతినిధులు, కార్యకర్తలు ఘనంగా శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విశ్వసనీయతకు మంత్రి వాకిటి శ్రీహరి గారు పెద్ద పీట వేశారని, ఆయన నమ్మకం వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ ని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి రవికుమార్ ధన్యవాదాలు చెబుతూ, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గా తనకు సహాయసహకారాలు ఇలాగే అందిస్తూ, పార్టీ అభివృద్ధికి దోహదపడాలని కోరారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝురా సంగం కాంగ్రెస్ సీనియర్ నాయకులు

### హనుమంతరావు పాటిల్, మండల అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్

వాయిస్ టుడే ఝురాసంగం జూలై 05 : ఝురాసంగం మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో ఆదివారం కేతకి ఆలయ టెంపుల్ ఈవో శివ రుద్రప్ప కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న మహోత్సవానికి. ముఖ్యఅతిథిగా ఝురాసంగం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు పాటిల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జీవితం సుఖ శాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో నిండి కొనసాగాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ఝురాసంగం మండల సర్పంచులు. మాజీ సర్పంచులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు



## చిన్న పిల్లల మధ్య స్వర్గీయ కొల్లూరి రిషినంద్ 33వ జయంతి

వరంగల్ (వాయిస్‌టుడే) జూలై 05 : వరంగల్ నగరంలోని రంగసాయిపేటకు చెందిన భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక విభాగం కన్వీనర్, బిజెపి రాష్ట్ర నాయకులు కొల్లూరి యోగానంద్ కుమారుడు స్వర్గీయ కొల్లూరి రిషినంద్ 33వ జయంతి కార్యక్రమం ఆదివారం వారి నివాసం లో స్కూల్ పిల్లల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మంది పిల్లలకు నోట్ బుక్స్ తో పాటు కంపాస్ బాక్స్, ఇతర స్టేషనరీ, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ రంగసాయిపేట లోని మద్దెలకుంట స్మశాన వాటికలో శివుడు, సత్య హరిశ్చంద్రుని విగ్రహాలను రిషి నందు మెమోరియల్ ట్రస్టు ద్వారా స్థాపించనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. డాక్టర్ శివకుమార్, రచన శ్రీ, స్వరూప, రామ్ చరణ్, సాయి తరుణ్, మాచర్ల చిన్నారావు, మాచర్ల దీన్ దయాల్, మేకల లింగమూర్తి, ఆమంచ సంతోష్, కొడిపాక సందీప్, కొల్లూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ వెల్ఫేర్ స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే

### కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

కాజీపేట, జూలై 5 (వాయిస్ టుడే): వర్ధన్నపేట నియోజకవర్గం మడికొండలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలను ఆదివారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాల ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మధ్యాహ్న భోజనం మరియు విద్యా బోధనపై అడిగి తెలుసుకున్నారు. భోజన శాలలో పాటిస్తున్న ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు అనారోగ్యంపాలు కాకుండా తీసుకుంటున్న జాగ్రత్తలపై విద్యార్థులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు మెడికల్ కిట్స్, మందులు, కనీస అవసరాలు అందుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించాల్సిన కనీస వసతులు, భోజనాలను కూడా అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికి తల్లిదండ్రులు ముందుకొచ్చేవారు కారని, ప్రస్తుతం సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో సీట్లు దొరికితే చాలని పోటీ పడుతున్నారన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. జనరల్ నాలెడ్జి, క్రీడలు వంటివాటిలో విద్యార్థులు రాణించాలన్నారు. జిల్లా, మండల, డివిజన్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, అధికారులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడదు

**మైనారిటీల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..**

**కబరస్థాన్,శాదీఖానా పాటుగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం..**

**పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని**



హనుమకొండ, జూలై 5(వాయిస్ టుడే): వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ముఖ్య నాయకులతో జిల్లా మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో హనుమకొండలోని హరిత కాకతీయలో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మైనారిటీ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. మైనారిటీల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే ముస్లిం మైనారిటీ సోదరుల కోసం కబరస్థాన్ ఏర్పాటుకు ప్రభుత్వ భూమిని కేటాయించినట్లు గుర్తు చేశారు. అలాగే శాదీఖానా నిర్మాణం కోసం కూడా ప్రభుత్వ భూమిని కేటాయించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అయితే కేటాయించిన స్థలంపై సాంకేతిక అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ అప్పటి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించడంతో ఆ స్థల కేటాయింపు రద్దయిందని చెప్పారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం నిర్మాణానికి అనువైన ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి శాదీఖానా నిర్మాణాన్ని త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు చేపట్టామని, మైనారిటీలకు ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను చూసి కొందరు రాజకీయంగా జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజల్లో అపోహలు సృష్టించి ప్రభుత్వం ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అలాంటి అసత్య ప్రచారాలను మైనారిటీ సోదరులు విశ్వసించవద్దని కోరారు. మైనారిటీల విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాలు, మతపరమైన అవసరాల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఆయన అన్నారు. మైనారిటీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ప్రతి సమస్యను సానుకూలంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. మైనారిటీలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తుండటాన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక అసత్య ఆరోపణలు చేస్తున్నాయని ఎమ్మెల్యే ఆరోపించారు. మైనారిటీల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో టీపీసీసీ మెంబెర్ బత్తిని శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మీర్జా ఆజీజ్ ఉల్లా బేగ్, పీసీసీ సంయుక్త కార్యదర్శి సయ్యద్ రజాలీ, జిల్లా మైనారిటీ సెల్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాజీపేట ఆర్ఎంయూలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి

**భూ నిర్వాసితులు, ఉమ్మడి జిల్లా యువత,**
**రైల్వే అప్రెంటీస్‌లకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలి**

**కాజీపేట రైల్వే జంక్షన్‌ను ప్రత్యేక రైల్వే డివిజన్‌గా ఏర్పాటు చేయాలి**

**రైల్వేబోర్డు చైర్మన్ సతీష్ కుమార్‌కు తెలంగాణ రైల్వే జేఏసీ వినతిపత్రం**

**ఉద్యోగాల భర్తీ.. డివిజన్ అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చిన సతీష్‌కుమార్**

**న్యాయమైన డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమాన్ని ఉధృతం: రైల్వే జేఏసీ**



కాజీపేట, జూలై 5(వాయిస్ టుడే): కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ (ఆర్ఎంయూ) తనిఖీ కోసం ఆదివారం విచ్చేసిన రైల్వే బోర్డు చైర్మన్, ముఖ్య కార్యనిర్వాహణాధికారి (సీఈఓ) సతీష్ కుమార్‌కు తెలంగాణ రైల్వే జేఏసీ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రైల్వే జేఏసీ చైర్మన్ కొండ్ర నర్సింగారావు ఆధ్వర్యంలో వైస్ చైర్మన్లు పాక వేదప్రకాష్, వి. తిరుపతి, కో–కన్వీనర్లు పి.రమేష్, జి. భాస్కర్, ఎస్. రమేష్ కుమార్ కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రంలో కాజీపేటలో నిర్మాణం చివరి దశలో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతకు, భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు, అయోధ్యపురం గ్రామస్తులకు, రైల్వేలో యాక్ట్ అప్రెంటీస్ పూర్తి చేసిన యువతీ యువకులకు, అలాగే కాజీపేట జంక్షన్‌కు చెందిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగుల పిల్లలకు ఉద్యోగావకాశాల్లో ప్రాధాన్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా గత నాలుగు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కాజీపేట రైల్వే జంక్షన్‌ను ప్రత్యేక రైల్వే డివిజన్‌గా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను మరోసారి రైల్వే బోర్డు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రంపై స్పందించిన రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ కాజీపేట రైల్వే డివిజన్ అంశాన్ని పరిశీలిస్తామని, అయితే ఉద్యోగ నియామకాల విషయంలో రైల్వే శాఖ నిబంధనల ప్రకారమే చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైల్వే జేఏసీ నాయకులు మాట్లాడుతూ తాము వినిపించిన రెండు ప్రధాన డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవేనని.. వాటిని రైల్వే శాఖ అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర స్థాయి ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

# వైభవంగా పెద్దమ్మ తల్లి భోనాల మహోత్సవం

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు



కరీంనగర్,జూలై 05(వాయిస్ టుడే): నగరంలోని భగత్‌నగర్,రామచంద్రపూర్ కాలనీలలో 'శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవాలు' అత్యంత వైభవంగా జరిగాయి.భగత్‌నగర్‌లోని పట్టణ ముదిరాజ్ సంఘం,అలాగే రామచంద్రపూర్ కాలనీలోని హస్నాపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన భోనాల మహోత్సవంతో నగరంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున మహిళలు,యువతులు సాంప్రదాయ దుస్తులు ధరించి,తలపై భోనాలతో ముస్తాబై ర్యాలీగా పెద్దమ్మ తల్లి దేవాలయానికి బయలుదేరారు. డప్పుచప్పుళ్ళ,పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల నడుమ భోనాల జాతర అంగరంగ వైభవంగా సాగింది. అత్యంత వైభవంగా సాగిన పెద్దమ్మ తల్లి భోనాల మహోత్సవంలో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ మరియు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. స్వయంగా నెత్తిన భోనమెత్తి మహోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం భగత్ నగర్ పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని మరియు రామచంద్రపూర్ కాలనీ పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని సందర్శించారు.అమ్మవారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ ప్రతి ఏటా నగరంలో పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో, రామచంద్రపూర్ కాలనీలోని హస్నాపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కుల దైవం అయిన పెద్దమ్మ తల్లి బోనాల జాతర అంగరంగ వైభవంగా సాగుతుందని తెలిపారు.చిన్నారులు,మహిళలు,యువతి యువకులు భక్తి శ్రద్ధలతో భోనాలతో అమ్మవారిని దర్శించి సాంప్రదాయం ప్రకారం అమ్మవారికి మొక్కులు చెల్లించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.బోనాల జాతర సందర్భంగా పెద్దమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నామని తెలిపారు.నగర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.పెద్దమ్మ తల్లి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ నగర ప్రజలపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు,43వ డివిజన్ కార్పొరేటర్ పొన్నం లక్ష్మి–మొండయ్య గౌడ్,41వ డివిజన్ కార్పొరేటర్ నాంపల్లి రేణుక–శ్రీనివాస్,భగత్ నగర్, హస్నాపూర్ ముదిరాజ్ సంఘ పెద్దలు కొలకాని నర్సయ్య,పండుగ నాగరాజు,ఏంద్ర శ్రీనివా,జెట్టి బాలయ్య, కుంభం మల్లయ్య,మ్యాకల తిరుపతి, జడిగాల రాజయ్య,ఇట్టవేణి భద్రయ్య, కుంభం అనీల్ కుమార్, కొలగని,పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



## సరస్వతి నగర్‌లో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు,సీసీ డ్రైన్ పనులకు శంకుస్థాపన

కరీంనగర్,జూలై 05 (వాయిస్ టుడే): నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రెండో డివిజన్ తీగలగుట్టపల్లిలోని సరస్వతి నగర్, రోడ్ నెం. 5లో రూ.10 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన రహదారులు,డ్రైనేజీ సౌకర్యాలు అందించేందుకు నగరపాలక సంస్థ కృషి చేస్తోందన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి, నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భాస్కర్ నాయక్,మున్సిపల్ అధికారులు,ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్టలో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ జులై 5(వాయిస్ టుడే ) కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీనగర్‌లో నిర్వహించిన శ్రీశ్రీ పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ శాలువ తో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ప్రవీణ్ గుప్తా మరియు సభ్యులు ప్రవీణ్ గౌడ్,అరుణ్ రెడ్డి, మల్లేష్ గౌడ్, రాములు, అరవింద్,సిద్ధులు, వాసు,శ్రీకాంత్ రెడ్డి,నరసింహ గౌడ్, వెంకటేష్, గణేష్, బాలు, అప్పల శీను,లక్ష్మణ్, శ్రీనివాస్, వెంకట్, భాగ్యలక్ష్మి మరియు స్థానిక నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికిన మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్



హనుమకొండ, జూలై 05(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వరప్రదాయినిగా భావిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి పంప్‌హౌస్ సందర్శనకు విచ్చేసిన భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)కు ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ ఘన స్వాగతం పలికారు. హనుమకొండ ఔటర్ రింగ్ రోడ్డులోని కోమటిపెల్లి వద్ద వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గులాబీ కుటుంబ సభ్యులతో కలిసి కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు రైతాంగానికి ఎంతగానో ఉపయోగపడే ప్రాజెక్టు అని పేర్కొంటూ, ప్రాజెక్టు పరిరక్షణ కోసం పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం కేటీఆర్ బృందం కన్నెపల్లి పంప్‌హౌస్ సందర్శనకు బయలుదేరింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## హనుమకొండ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడిగా వల్లెపు సమ్మయ్య

**కాజీపేటలో తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ జిల్లా విస్తృత సమావేశం**

**హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిమల్లు**

కాజీపేట, జూలై 5 (వాయిస్ టుడే): తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ జిల్లా విస్తృత సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండికోట వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు, చైర్మన్ శివరాత్రి అయిమల్లు ముఖ్య అతిథిగా హాజరై హనుమకొండ జిల్లా వడ్డెర సంఘం నూతన అధ్యక్షుడిగా మడికొండకు చెందిన వల్లెపు సమ్మయ్యను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిమల్లు మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని 14 మండలాల్లో వడ్డెరల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సమగ్ర అధ్యయనం నిర్వహించి, వారి సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని నూతన జిల్లా కమిటీకి సూచించారు. నూతన జిల్లా అధ్యక్షుడు వల్లెపు సమ్మయ్య మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలకు త్వరలోనే అధ్యక్షులు, కమిటీలను నియమించి సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా స్థాయిలో భారీ బహిరంగ సభ నిర్వహించి వడ్డెరల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు దేవరాజు, గుర్రం శ్రీనివాస్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ మండలాల అధ్యక్షులు, సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ బీరప్ప ఆలయ మల్టీపర్పస్ హాల్ పునర్నిర్మాణానికి రూ.1.02 కోట్లు మంజూరు

కుత్బుల్లాపూర్ జులై 5(వాయిస్‌టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో ని శ్రీశ్రీశ్రీ బీరప్ప ఆలయ ప్రాంగణంలో మల్టీపర్పస్ హాల్ పునర్నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.1.02 కోట్ల నిధులను మంజూరు చేసింది. రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సహకారంతో ఈ నిధులు మంజూరు కావడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, "శ్రీశ్రీశ్రీ బీరప్ప ఆలయ మల్టీపర్పస్ హాల్ పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1.02 కోట్ల నిధులు మంజూరు చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన సహకారం నిరంతరం అందిస్తాం" అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కే.ఎం. గౌరీష్, బట్ట పాల కృష్ణ, సీనియర్ నాయకులు దమ్మని శ్రవణ్, డివిజన్ అధ్యక్షులు సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, పిట్ల ప్రవీణ్ ముదిరాజ్,కుత్బుల్లాపూర్ కురుమ సంగం చైర్మన్, బి. నర్సింహా, వైస్ చైర్మన్ బాలరాజ్, నర్సింహా, రమేష్, సలహాదారులు ఎన్. పెంటయ్య, నగేష్, ప్రతాప్, అంజయ్య, సెలవోజీ జి,సత్తయ్య,అధ్యకులు, నార్లకంటి బాలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.సాయి కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎన్. చంద్రశేఖర్, బి యాదగిరి, సి నాగేందర్, ఎన్, విజయకృష్ణ,రామకృష్ణ జనరల్ సెక్రటరీ సి.మహేందర్,జాయింట్ సెక్రటరీ ఎన్. శంకర్, జి. మధు, ఎన్. బాలకృష్ణ, ఎన్. బీరప,ట్రీసురేర్, ఎన్. జగదీష్, మహిళా సెక్రటరీ కే.లక్ష్మి మరియు కురుమ సంగం నాయకులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతు సంబరాలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

## రైతు సంక్షేమే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యత

## కార్పొరేటర్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్‌కుమార్

కరీంనగర్,జూలై 05(వాయిస్ టుడే): రైతు సంక్షేమే ప్రజా ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యతగా, వ్యవసాయాన్ని పండుగలా మార్చే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది.అన్నదాతలకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులను విడతల వారీగా విడుదల చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది.జూలై 4, 2026 నాటికి 67.44 లక్షల మంది రైతులకు 1.18 కోట్ల ఎకరాలకురూ. 7,135.77 కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగింది.ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ బొమ్మకల్,కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,రైతన్నలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్,కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని,రైతు భరోసా ద్వారా లక్షలాది రైతులకు అండగా నిలుస్తోందని అన్నారు.ఈ దేశంలో రైతుల పక్షాన నిలబడి రైతులకు ఏదైనా సంక్షేమం చేసిందంటే అది కాంగ్రెస్ పార్టీయే.దేశవ్యాప్తంగా గత యూపీఏ ప్రభుత్వంలో రైతులకు ఏకాలంలో రుణమాఫీ చేసింది కూడా కాంగ్రెస్సే.నేడు అదే స్ఫూర్తితో రేవంత్ అన్న ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక ఏకాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేయడంతో పాటు,రైతులకు ఉచిత కరెంటు,సన్న వడ్లకు క్వింటాకు రూ. 500 బోనస్ వంటి అనేక



కార్యక్రమాలతో రైతులకు అండగా నిలుస్తోంది.రైతు ప్రభుత్వాన్ని,రేవంత్ అన్న నాయకత్వాన్ని మరొక్కసారి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కె రాంరెడ్డి,సాయిని తిరుపతి,కపిల్ మాధవ్,గట్టు ప్రశాంత్,బి ఆంజనేయులు,ఇమ్రాన్,పెంట శేఖర్ వసీం ఫాహాద్,ఇమ్రాన్ గని, చామనపల్లి గ్రామ రైతు వేదిక లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఐలన్న, సర్పంచ్ తిరుపతిరెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫకీర్‌పేట్, సర్పంచ్ లక్ష్మణ్ నారాయణ,సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి,ఉప సర్పంచ్ శ్రీకాంత్,గ్రామ శాఖ అధ్యక్షుడు శంకరయ్య,తిరుపతి గౌడ్, సేవాదళ్ నాయకుడు ముస్తాక్, హైమద్,హరీష్ గౌడ్,శివరాం,మీసాల సాయన్న,కాశిపాక మురళి, బాలకిషన్,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# సీతక్క చిత్ర పటాలకు కాంగ్రెస్ శ్రేణుల పాలాభిషేకాలు

తిమ్మాపూర్,జూలై 05(వాయిస్ టుడే): మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క రూ.58 కోట్ల నిధులు మంజూరు చేయడంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం అన్ని మండలాల్లో సీతక్క చిత్ర పటాలకు పాలాభిషేకాలు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క,ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణఫోటోలతో కూడిన ఫ్లెక్సీలకు పాలాభిషేకాలు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా హైబ్రిడ్ ఆన్యుటీ మోడల్ (హామ్) విధానంలో రోడ్ల నిర్మాణాలకు 11,540 కోట్లు మంజూరు కాగా, మానకొండూరు నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల్లో 75.67 కిలోమీటర్ల వరకు 19 రోడ్డు పనుల నిర్మాణానికి 58.29 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి.పంచాయతీరాజ్ శాఖ నుంచి నిధులు మంజూరు చేసిన మంత్రి సీతక్కకు కృతజ్ఞతా పూర్వకంగా కాంగ్రెస్ పార్టీ శ్రీనుకు నాన్న చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేశారు.తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా మంత్రి సీతక్క చిత్రపటానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా బండారి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం,మంత్రి సీతక్క చొరవ, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సగం పెళ్లి సత్యనారాయణ కృషితో మానకొండూర్ నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక్కసారిగా రహదారుల నిర్మాణాలకు రూ.58 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు.ఈ నిధులతో గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టనున్నదని చెప్పారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి నోచుకోని మానకొండూర్‌ను ఆదర్శ నియోజకవర్గంగా మారబోతుందని ఆయన



చెప్పారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్,మాజీ ఎంపీపీ శ్రీగిరి రంగారావు, నుస్తులాపూర్, పోరండ్ల సింగిల్ విండో అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,గోపు మల్లారెడ్డి,ఆత్మ చైర్మన్ చెన్నబోయిన రవి,పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,మామిడి అనిల్ కుమార్,బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి,సిరిగినేని కొండలరావు, పోలు రాము లక్ష్మణ్,మాచర్ల అంజయ్య,కంది చిన్న అశోక్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి,కేతిరెడ్డి ఎల్లారెడ్డి పాల్గొన్నారు

# గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడిని వెంటనే మార్చాలి

## కాంగ్రెస్ నాయకుల డిమాండ్.

## సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడిన గంభీరావుపేట్ మండల కాంగ్రెస్ నాయకులు.




సిరిసిల్ల, జూలై 05 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి గా నియమితులైన నిమ్మల తిరుపతి గౌడ్‌ను వెంటనే ఆ పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎలుక రాజు, మండల నాయకుడు గుండెల్లి రాజు, నర్మాల గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు ఓరుగంటి నర్సింలు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమ్మల తిరుపతి గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో ఎప్పుడూ చురుకుగా పాల్గొనలేదని, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో కూడా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్నారని ఆరోపించారు. అంతేకాకుండా, తన స్వగ్రామమైన నర్మాలలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా వ్యవహరించి, ఇతర పార్టీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారని పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తిని మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించడం పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే చర్య అని వారు విమర్శించారు. పైరవీల ద్వారా అక్రమంగా ఈ పదవిని పొందారని ఆరోపిస్తూ, మండల అధ్యక్ష పదవికి తిరుపతి గౌడ్ అనర్హుడని అన్నారు. వెంటనే ఆయనను పదవి నుంచి తొలగించి, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన సమర్థ నాయకుడికి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. తిరుపతి గౌడ్‌ను పదవి నుంచి తొలగించకపోతే నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని ఎలుక రాజు, గుండెల్లి రాజు, ఓరుగంటి నర్సింలు హెచ్చరించారు. ఈ సమావేశంలో గంభీరావుపేట మండల కాంగ్రెస్ నాయకులు సయ్యద్ నుస్రతుల్లా హుస్సేనీ, అజ్మీరా భాస్కర్, సంతోష్ గౌడ్, పద్మారెడ్డి, గోపాల్, లచ్చయ్య, అజం, గంద్యాదపు శంకర్, ఎగరండి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తీరని అప్పులు.. తీరని వేదన

## సౌదీలో కార్మికుడి విషాద మరణం!

### 12 ఏళ్ల కష్టం.. అప్పులు తీరని మానసిక వేదనతో గుండెపోటుతో మృతి



కోనరావుపేట,జూలై 5 (వాయిస్ టుడే): బతుకుదెరువు కోసం 12 ఏళ్ల క్రితం గల్ఫ్ దేశానికి వెళ్ళిన ఓ నిరుపేద కార్మికుడు, తిరిగి రాని లోకాలకు వెళ్ళిపోయాడు. కుటుంబ పోషణ కోసం పడ్డ కష్టం, తీరని అప్పుల భారంతో కుంగిపోయి, చివరకు గుండెపోటుతో మరణించిన దుబ్బల దాసు ఉదంతం ఇప్పుడు కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.2014లో కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేకపోవడంతో, దుబ్బల దాసు సౌదీ అరేబియాకు వలస వెళ్ళారు. ఇంటి అప్పులు తీర్చి, కుటుంబాన్ని బాగు చేయాలనే లక్ష్యంతో, పన్నెండేళ్లుగా స్వగ్రామానికి కూడా రాకుండా అక్కడ కార్మికుడిగా కష్టపడ్డారు. అయితే, కుటుంబ బాధ్యతలు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆయన తీవ్ర మానసిక వేదనకు గురయ్యారు. ఈ క్రమంలోనే ఈనెల 17న ఆయన గుండెపోటుకు గురై మరణించారు. దాసుకి భార్య, కుమారుడు, కుమార్తె ఉండగా, తల్లి కూడా అనారోగ్యంతో బాధపడుతున్నారు.దాసు మరణవార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేంద్రమంత్రి బండి సంజయ్, అలాగే గల్ఫ్‌లో ఉన్న +ఔూజ ప్రతినిధి మహమ్మద్ అబ్దుల్ ఫారూక్ మరియు వారి బృందం ప్రత్యేక చొరవ చూపారు. వారి కృషి ఫలితంగానే దాసు పార్థివదేహం త్వరగా స్వగ్రామానికి చేరుకుంది.నిరుపేద కుటుంబానికి చెందిన దాసు మరణించడంతో, ఆ కుటుంబం దిక్కులేని స్థితిలో పడింది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు కచ్చుకాయల ఎల్లయ్య, బాల్ రెడ్డి, సాసాల రాజు, చిలువేరి కిషన్, సోమిశెట్టి నాగరాజు, దొబ్బల ప్రవీణ్ కుమార్ తదితరులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబం కావడంతో, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



## శ్రీ పోచమ్మ నల్ల పోచమ్మ ఆలయ విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ పటాన్‌చెరు ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్‌చెరు నియోజకవర్గంలోని బొల్లారం డివిజన్‌లో నిర్వహించిన శ్రీ పోచమ్మ -- నల్ల పోచమ్మ దేవాలయం విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం కార్యక్రమంలో బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, నియోజకవర్గం సుఖశాంతులు, సుభిక్షాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆలయాలలో మానసిక ప్రశాంతత లభిస్తుంది ::: కొలుకుల జై హిందు

కుత్బుల్లాపూర్ జులై 5(వాయిస్ టుడే ) ఆలయాలను సందర్శించుకోవడం వలన మానసిక ప్రశాంతత తో పాటు క్రమశిక్షణ అలవాటు అవుతుందని కుత్బుల్లాపూర్ బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ అన్నారు. ఆదివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సంజయ్ పురి కాలనీలో పోచమ్మ దేవాలయంలో దేవాలయ పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్టాపన మరియు అమ్మవారి కళ్యాణం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జైహింద్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేసిన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్. మల్లేష్ గౌడ్. అరుణ్ రెడ్డి ప్రవీణ్ గుప్తా అప్పల శీను. శ్రీకాంత్ రెడ్డి. శ్రీకాంత్. రాజ్ కుమార్. ఆంజనేయులు. బాలు యాదగిరి. తదితరులు పాల్గొన్నారు

## రావుల శేషగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన

# "సంకల్ప యాత్ర - గడప గడపకు బీజేపీ" విజయవంతం

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్ జులై 5(వాయిస్‌టుడే) : భారతీయ జనతా పార్టీ మున్సిపల్ సెల్ కో-కన్వీనర్, గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన "సంకల్ప యాత్ర--గడప గడపకు బీజేపీ" కార్యక్రమం మహాదేవపురం, గాజులరామారం, రామ్‌కీ ఉషోదయ కాలనీ, హెచ్ఏఎల్ కాలనీ, రోడ్ మేస్త్రీ నగర్, శ్రీరామ్ నగర్, ఎన్‌టీఆర్ నగర్, శ్రీనివాస్ నగర్, చంద్రగిరి నగర్ ప్రాంతాల్లో అపూర్వ ప్రజాదరణతో, భారీ జనసందోహం మధ్య విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ యాత్రలో పాల్గొని ప్రజలను, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ మహాదేవపురం చౌరస్తాలో ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీజేపీ జెండాను ఆవిష్కరించి భారత్ మాతాకీ జై", "వందే మాతరం", "జై శ్రీరామ్" నినాదాల మధ్య భారీ ర్యాలీని ప్రారంభించారు. మహాదేవపురం, గాజులరామారం, రామ్‌కీ ఉషోదయ కాలనీ, హెచ్ఏఎల్ కాలనీ, రోడ్ మేస్త్రీ నగర్, శ్రీరామ్ నగర్, ఎన్‌టీఆర్ నగర్, శ్రీనివాస్ నగర్ మీదుగా సాగిన ఈ యాత్ర చంద్రగిరి నగర్‌లో ఘనంగా ముగిసింది. యాత్రకు స్థానిక ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. మహిళలు, యువత, వృద్ధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేశారు. యాత్ర సందర్భంగా రావుల శేషగిరి ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త, ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రసంగించిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ , ప్రజల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలను



తెలుసుకోవడం, ప్రతి కుటుంబంతో మమేకమవుతూ బీజేపీ సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలతో నిరంతరం అనుసంధానమై పనిచేసే నాయకత్వమే భారతీయ జనతా పార్టీ ప్రత్యేకత అని చెప్పారు. రావుల శేషగిరి చేపట్టిన "సంకల్ప యాత్ర -- గడప గడపకు బీజేపీ" కార్యక్రమం గాజులరామారం ప్రాంతంలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.అదే సందర్భంగా ఈటల రాజేందర్ , రావుల శేషగిరి ప్రజాసేవా ప్రయాణాన్ని ప్రత్యేకంగా కొనియాడుతూ, ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ వరుసగా ఎన్నికల్లో విజయం సాధించడం ఆయనకు ప్రజల్లో ఉన్న అపార ఆదరణకు నిదర్శనమని అన్నారు. ఒకసారి కౌన్సిలర్‌గా, మూడు సార్లు కార్పొరేటర్‌గా, ఒకసారి జీహెచ్ఎంసీ నాలా కమిటీ చైర్మన్‌గా, మూడు సార్లు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యునిగా బాధ్యతలు నిర్వహించి గాజులరామారం ప్రాంత అభివృద్ధికి విశేష సేవలందించారని ప్రశంసించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పనిచేసే నాయకుడిగా రావుల శేషగిరి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఇలాంటి సేవా దృక్పథం కలిగిన నాయకత్వం భారతీయ జనతా పార్టీకి గొప్ప బలమని, పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి ప్రతి కార్యకర్తకు ఆదర్శమని కొనియాడారు.అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ మాత్రమే దేశ అభివృద్ధి, జాతీయత, పారదర్శక సుపరిపాలనకు కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని, ఆ అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికీ చేరవేయడమే ఇలాంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డా. మల్లారెడ్డి , ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ , మహంకాళి జిల్లా ఇంచార్జి నందనం దివాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు జే.కే. శేఖర్ యాదవ్ , జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్, సుమన్ రావు,మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, పద్మా ప్రసాద్, రవి, ఎం.ఎస్. వాసు, రఘుపతి, కంది శ్రీరాములు, యాదగిరి, సాయినేత, కట్ట కుమార్,కేశవ్ యాదవ్, రావుల పృథ్వీ, చక్రి, మురళి కృష్ణ, రామదేవి, సరోజిని, చంపా, మహేందర్, మంజునాథ్, గోపాల్ కృష్ణ, భాస్కర్, సునీల్ పాటిల్, సాయి ప్రతాప్, వాసు ,నరేష్ గౌడ్, సునీల్ పాటిల్, నవీన్, రమేష్ , యాది రెడ్డి,చారి,సత్యనారాయణ, జగన్, రవికాంత్, పరమేశ్, సురేష్,మహేష్ ,రవి పాలవలస,శివానంద్, శ్రీనివాస్, బాలకృష్ణ జోగారావు, శంకర్ నాయుడు, సోమేశ్, నాగేష్, జగదీష్ , ఓంకార రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వాసు,కోటేశ్వరరావు ,ఈశ్వర్ , రాంబాబు, శ్రీనివాస్ రెడ్డి,సతీష్ ,రామకృష్ణ చైతన్య ,శ్రీనివాస్ , రవితేజ,చరణ్, కార్తీక్ , రామారావు,వినయ్, ప్రదీప్ ఉదయ్, శ్రీను, అంజి రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీను,కుమార్ యాదవ్,అరుణ్,గురు ప్రసాద్ రేవతి రెడ్డి, అన్నపూర్ణ, షమంతుల రాజు,చంటి ,సందీప్ పవార్ అభిషేక్ గుప్తా తో పాటు పలువురు ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళా మోర్చా నాయకులు, యువ మోర్చా కార్యకర్తలు, బూత్ స్థాయి కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని ఘన విజయవంతం చేశారు."సంకల్ప యాత్ర -- గడప గడపకు బీజేపీ" కార్యక్రమం ద్వారా ప్రజలతో ప్రత్యక్ష అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లే దిశగా భారతీయ జనతా పార్టీ చేపట్టిన ఈ ప్రయత్నం గాజులరామారం ప్రాంతంలో విశేష స్పందనను పొందింది.

# కొల్లూరు లక్ష్మీపురం ప్లాట్ల సమస్యకు శాశ్వత పరిష్కారం

**నమ్మించి మోసం చేసిన బిల్డర్ పైన కఠిన చర్యలు**

**అనుమతులు రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**ఎవ్వరు అడ్డు వచ్చినా వెనక్కు తగ్గేది లేదు**

**ప్రతి ప్లాట్ యజమానికి సంపూర్ణ న్యాయం**

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : రామచంద్రాపురం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరు లక్ష్మీపురం ప్లాట్ల యజమానుల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం కొల్లూరులో లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1984వ సంవత్సరంలో కొల్లూరు పరిధిలోని సర్వే నంబర్ 173 నుండి 190 పరిధిలోగల 142 ఎకరాలలో భవిష్యత్తు అవసరాల కోసం 1500 ల మంది వివిధ శాఖల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్లాట్లు కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తదనంతరం కొందరు వ్యక్తులు తప్పుడు పత్రాలతో తిరిగి ప్లాట్లను అమ్మడంతో పాటు. ఇబ్బందులకు గురి చేయడం అన్యాయం అన్నారు. బిఎల్ ప్రసాద్ అనే ప్లాట్ యజమాని సభ్యులందరినీ మోసం చేసి ఫోర్జరీ సంతకాలతో ప్లాట్లను కబ్జా చేసి హెచ్ఎండిఏ అనుమతులతో నిర్మాణాలు కొనసాగించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ తో పాటు, సిటీ ప్లానర్, హెచ్ఎండిఏ ఉన్నత అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి అనుమతిని రద్దు చేయించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. రూపాయి రూపాయి పొదుపు చేసి ప్లాట్లను కొనుగోలు చేస్తే.. నేడు కొందరు భూ ఆక్రమణదారులు ఇలాంటి చర్యలకు పాల్పడం సిగ్గు చేటని విమర్శించారు. ఈ ఆక్రమణల్లో ఎంతటి పెద్దవారు ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ప్రతి ఫ్లాట్ యజమానికి పూర్తి న్యాయం దక్కేవరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.. ప్రతి ప్లాటు సభ్యుడు సమిష్టిగా పోరాటం చేసినప్పుడే సమస్యకు పరిష్కారం లభిస్తుందని సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నరసింహ, యాదయ్య, వెంకట్రాంరెడ్డి, మధు, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ దాస ఆంజనేయస్వామి పునఃశ్చరణ మరియు శ్రీగణపతి నవగ్రహ సహిత బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం





సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : కాశీ పీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శివ నాగేంద్ర సరస్వతి మహా స్వామీజీ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని నందిగామ గ్రామంలో శ్రీ దాస ఆంజనేయస్వామి పునఃశ్చరణ మరియు గణపతి నవగ్రహ సహిత బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం.మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నందిగామ గ్రామ ప్రజలు అందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో హోమాలు, నవగ్రహ ప్రతిష్ఠ, ప్రత్యేక పూజలు, గాన కచేరి,అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాశీ పీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శివ నాగేంద్ర సరస్వతి మహాస్వామీజీ వీరికి నందిగామ సర్పంచ్ విక్రమ్ గౌడ్,ఉప సర్పంచ్ గోరెమియా, మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, ఆలయ అధ్యక్షుడు వేణుగౌడ్, మరియు గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికారు అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తులకు ఆశీర్వచనం అందించారు. అదే విధంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కాటా సుధారాణి కార్యక్రమంలో పాల్గొని దేవాలయ అభివృద్ధికి తన సహకారం అందిస్తానని తెలిపారు. మూడు రోజులుగా నిర్వహించిన అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమానికి కన్నా విక్రం రెడ్డి, కన్నా తిరుపతి రెడ్డి, వారి కుటుంబ సభ్యులు దాతలుగా వ్యవహరించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఆంజనేయస్వామి ఆశీర్వాదంతో అందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ విక్రమ్ గౌడ్, ఉప సర్పంచ్ గోరెమియా, మార్కెట్ కమిటీ చైర్మన్ శివనందం, ఆలయ అధ్యక్షులు వేణుగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు కుమ్మరి సంగం మాజీ అధ్యక్షులు నర్సింలు, మనోహర్ గౌడ్, కుమ్మరి రాజు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిస్లరీ కార్మికులు ఒంటి కాలిపై నిలబడి నిరసన

**బిస్లరీ పరిశ్రమ యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలి**

**కార్మిక శాఖ యాజమాన్యాల ప్రయోజనాల కోసమేనా.**

**బిస్తర్ కార్మికులను డ్యూటీలో తీసుకునే వరకు పోరాటం..**

**సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు అతిమేల మానిక్**

**బిస్లరి కార్మికుల సమ్మెకు కొహన్స్ యూనియన్ సంపూర్ణ మద్దతు**



సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం, వాయిస్ టుడే న్యూస్ పటాన్చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని బిస్లేర్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మికులు గత 25 రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈరోజు పరిశ్రమ వద్ద కార్మికులు ఒంటి కాలిపై నిలబడి వినూత్నంగా నిరసన చేశారు. ఈ సందర్భంగా బిస్లరీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు అతిమేల మానిక్ మాట్లాడుతూ కార్మిక శాఖ యాజమాన్యాల శాఖగా మారిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే జీతాలు తీసుకొని పరిశ్రమ యజమాన్యాలు ప్రయోజనాలు కాపాడేందుకు పనిచేస్తుందని అన్నారు. కార్మికుల హక్కుల కాపాడవలసిన కార్మిక శాఖ యజమానుల శాఖకు మారిందని అన్నారు. 25 రోజులుగా బిస్టరీ కార్మికులు సమ్మె చేస్తుంటే కార్మిక శాఖ నిద్రపోతుందని అన్నారు. బిస్లరీ యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలని లేనిపక్షంలో కార్మికుల పోరాటాలు తప్పవని హెచ్చరించారు. అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధులకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులను కూడగట్టి పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కొహన్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ వెంకటేష్ ఉపాధ్యక్షులు చంద్రయ్య సహాయ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొని మద్దతు తెలిపారు. బిస్లరి కార్మికులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రాజు యూనియన్ జనరల్ సెక్రెటరీ శేఖర్ రెడ్డి నాయకులు నాగరాజు నవీన్ అజయ్ ప్రవీణ్ సతీష్ కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఆరోగ్య పరీక్షల శిబిరం



సికింద్రాబాద్, జూలై 5 (వాయిస్ టుడే ప్రతినిధి): ట్రాఫిక్ విధుల్లో రోజంతా రద్దీ రహదారులపై పనిచేసే సిబ్బంది ఆరోగ్యం, శారీరక దృఢత్వం, ఫిట్నెస్ను మెరుగుపరచడంతో పాటు ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టే లక్ష్యంతో ఆదివారం బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి ఆరోగ్య పరీక్షల శిబిరం నిర్వహించారు. మల్కాజిగిరి కమిషనరేట్ పోలీస్ కమిషనర్ బి. సుమతి ఆదేశాల మేరకు, ట్రాఫిక్–1 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. రాహుల్ రెడ్డి చొరవతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు పాల్గొని మాట్లాడారు. ట్రాఫిక్ పోలీసు విధులు అత్యంత శ్రమతో కూడుకున్నవని, అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలంటే క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం అవసరమని సూచించారు. ఈ శిబిరాన్ని రెటినోవా ఫౌండేషన్, శ్రీకర హాస్పిటల్, ప్లానెట్ ఆప్టిక్స్, పద్మ సాయి డెంటల్ క్లినిక్, స్కై ఫిట్ ఫిజియోథెరపీ సంస్థల సమన్వయంతో నిర్వహించారు. వైద్య బృందంలో డా. భవానీ, డా. సాయి వంశీ, డా. తిలక్, డా. హరిత, డా. ప్రవళిక, ఆప్టోమెట్రిస్ట్ భరత్ కుమార్ తదితరులు పాల్గొని పోలీసు సిబ్బందికి సాధారణ ఆరోగ్య పరీక్షలు, కంటి, దంత పరీక్షలు, ఫిజియోథెరపీ సేవలు, ఆరోగ్య సలహాలు అందించారు. పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన వైద్యులు, వైద్య సిబ్బంది, సేవా సంస్థలకు అధికారులు అభినందనలు తెలిపారు.



## భువనగిరి వివేరా హోటల్లో కేటీఆర్కి ఘన-స్వాగతం పలికిన బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వరరెడ్డి

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... వాయిస్ టుడే ప్రతినిధి ):– కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని నిర్లక్ష్యం చేస్తూ అక్కడ గోదావరి జలాలను సముద్రంలోకి వదులుతున్న కుట్రను తెలంగాణ రాష్ట్ర సమాజానికి చూపేంచేందుకు కాలేశ్వరం ప్రాజెక్టు “కన్నెపల్లి” సందర్శన నిమిత్తం ఆదివారంరోజు ఉదయం హైదరాబాద్ వారి నివాసం నుండి బయలుదేరిన బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామరావు “( కేటీఆర్ )”ని భువనగిరి వివేరా హోటల్ వద్ద..రాష్ట్ర నాయకులు కార్యకర్తలతో ఘనంగా స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు “ చింతల వెంకటేశ్వర్ రెడ్డి “ తదితరులు ఉన్నారు.

## నందిగామ హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం, వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు మండలం నందిగామ గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన జీర్ణోద్ధారణ, గణపతి నవగ్రహ సహిత బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాలలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాలలో ఆధ్యాత్మిక భావం పెంపొందించడంలో దేవాలయాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని కోరారు. నూతన దేవాలయాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, గోపాల్, లక్ష్మణ్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : తెలంగాణ రాష్ట్రశీలో 73 లక్షల రైతుల ఖాతాలో ఎకరాకు 6వేల చొప్పున 9 వేల కోట్ల రైతు భరోసా జమ ఒక్క పటాన్ చేరు నియోజక వర్గం లోనే 21 వేల మంది రైతులకు 14 కోట్ల రూపాయల జమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులతో పాలాభిషేకం రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం కొల్కురి నరసింహారెడ్డి అధ్యక్షులు సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి పటాన్చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నిక హామీలో భాగంగా రైతు రంగానికి అండగా ఉండడానికి రైతు రుణమాఫీ రైతు భరోసా సహాయం కింద చెప్పిన మాట తప్పకుండా రైతాంగానికి ఈ రాష్ట్రం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పాలనలో అప్పుల పాలైనప్పటికీ రైతాంగానికి అండగా ఉండడానికి ఇప్పటికే 25 వేల కోట్లతో రెండు లక్షల రైతు రుణమాఫీ అలాగే 72 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద వానకాలం పంటకు 9వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేశారని అన్నారు పటాన్చెరు నియోజకవర్గంలోనే 21, వేల మంది రైతులకు శనివారం వరకు 14 కోట్ల రూపాయలు జమ అయ్యాయని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి వర్గానికి జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి, రాజ్యసభ సభ్యులు ప్రభుత్వ సలహా దారుడు వేం నరేందర్ రెడ్డికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ కార్యదర్శి మతిన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యువరాజ్ మోరే సాయిలు ముదిరాజ్ కార్మిక సంఘం నాయకులు అంజయ్య రాజు మరియు రైతులు రైతుకూలీ కార్మికులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన బొంగునూరి కిషోర్‌రెడ్డి

కుత్బుల్లాపూర్ జులై 05(వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ని వారి నివాసంలో రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి, ఏఆర్ సాదు యాదవ్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, సమకాలీన రాజకీయ అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి కి శు భాకాంక్షలు తెలియజేసి, వారి నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.



## అడ్వకేట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ పదవికి చక్రపాణి బర్మ నామినేషన్ దాఖలు

హైదరాబాద్ : జులై 5(వాయిస్ టుడే) : అడ్వకేట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ పదవికి మెడ్చల్––మల్కాజిగిరి, కూకట్‌పల్లి బ్రాంచ్ నుంచి పోటీ చేస్తున్న సీనియర్ న్యాయవాది, మేడ్చల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు చక్రపాణి బర్మ శనివారం హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో తన సహచర న్యాయవాదులతో కలిసి ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా చక్రపాణి బర్మ మాట్లాడుతూ, ఈ నెల 19న సికింద్రాబాద్ కోర్టులో జరగనున్న ఎన్నికల్లో అడ్వకేట్లందరూ తనకు ఆశీర్వాదం, మద్దతు అందించి తమ అమూల్యమైన ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తాను ఎన్నికైతే నిజాయితీ, పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలనతో సొసైటీ అభివృద్ధి, ఆర్థిక బలోపేతం, న్యాయవాదుల సంక్షేమం, డిజిటల్ సేవల విస్తరణ, సభ్యుల హక్కుల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. సొసైటీ పురోగతి, వాటాదారుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆయన, ప్రతి సభ్యుడి విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలందిస్తానని తెలిపారు. అడ్వకేట్ సొసైటీ సభ్యులందరూ తనకు మద్దతు తెలిపి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సొసైటీ మాజీ ఉపాధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్, నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు పోకల వెంకటేష్, మేడ్చల్ కోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శివకుమార్, వెంకట్ రెడ్డి, రాఘవేందర్, నరేందర్ రెడ్డి, తెలంగాణ లాయర్స్ ఫోరం కార్యదర్శి మణికొండ వెంకటేశ్వరరావు, సీనియర్ న్యాయవాది బర్మ నాగేశ్వరరావు, రంగారెడ్డి జిల్లా కోర్టు మాజీ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ టీవీ ప్రసాద్తో పాటు వివిధ కోర్టులకు చెందిన పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# నేషనల్ ఎస్టీ కమిషన్ గైడ్లెన్స్ ప్రకారం రాష్ట్రంలో
# ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలి

### తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు

నాచారం (వాయిస్ టుడే):తెలంగాణ వ్యాప్తంగా విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్న ఆదివాసి ఎరుకలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు ఆవేదన వ్యక్తం చేశారు. 1956 నుండి నేటి వరకు అభివృద్ధి చెందుతున్న లంబాడి, కోయ, గోడులకే అధిక ప్రాధాన్యత ఇస్తున్న పాలకులు ఆదివాసి ఎరుకలను మాత్రం విస్మరిస్తున్నారని ఫైర్ అయ్యారు. ఆదివారం బంజారాహిల్స్ లోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసి ఎరుకల కులస్తులకు న్యాయం జరగాలంటే వెంటనే నేషనల్ ఎస్టీ కమిషన్ గైడ్లెన్స్ ప్రకారం రాష్ట్రంలో ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేసి ఆదివాసి ఎరుకల సామాజిక వర్గానికి చెందిన వారికే చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు. మైదాన ప్రాంతంలో ఉన్న ఆదివాసి ఎరుకలకు విద్య ఉద్యోగం ఉపాధి రాజకీయ రంగాల్లో వెనుకబడిపోయి అభివృద్ధికి నోచుకోలేకపోతున్నారని తెలిపారు. ఆదివాసి ఎరుకల కులస్తుల తరపున చట్టసభల్లో మాట్లాడే వారే లేకపోవడంతోనే సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు అందడం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అలానే ఎరుకల ఎంపవర్మెట్ స్కీమ్ జీవో నెంబర్ 59 కింద 60 కోట్ల నిధులు కేటాయించి పథకాన్ని యధావిధిగా అమలు చేయాలని కోరారు. విద్యారంగంలో ఆదివాసి ఎరుకల విద్యార్థి విద్యార్థులకు ప్రత్యేక సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.





## కాలుష్యరహిత పర్యావరణాన్ని భావితరాలకు అందించాలి

హైదరాబాద్, జూలై 5: భావితరాలకు కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని నారాయణ ఈ టెక్నో విద్యా సంస్థల జనరల్ మేనేజర్ కె.గోపాల్ రెడ్డి అన్నారు. నారాయణగూడ నారాయణ ఈ టెక్నో హైస్కూల్లో ప్రిన్సిపాల్ విశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఘనంగా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాల్లో గ్రీన్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు పాఠ శాల స్థాయి నుంచే విద్యార్థులు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. వాయు, శద్ద కాలుష్యాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. అనంతరం పాఠశాల పరిసరాల్లో మొక్కలు నాటారు. ప్రకృతిని కాపాడాలిసన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యం, వాతావరణం అందించే మొక్కలు పెంపకం అత్యంత అవసరమని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు చెట్ల పెంపకం ఎంతో అవసరమని విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు. మొక్కల పెంపకం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పరమేశ్వర్, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలి
# బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేష్ గౌడ్

నాచారం (వాయిస్ టుడే):ప్రజాస్వామ్యం మరింత బలోపేతం కావాలంటే ఖచ్చితమైన ఓటరు జాబితా ఎంతో కీలకమని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ అన్నారు. ఆదివారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ బరోడ లేన్, కింటి కాలనీ పలు ప్రాంతాల్లో బిఎల్వో అఖిల తో కలిసి పర్యటించి ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ ఎన్యూమరేషన్ పాత్రలను అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అర్హులైన ప్రతి పౌరుడు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవడంతో పాటు, అవసరమైన సవరణలు, కొత్త నమోదు, చిరునామా మార్పులు వంటి అంశాలను ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం ద్వారా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి ఓటరు చైతన్యవంతంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత పటిష్ఠంగా నిలుస్తుందని పిలుపునిచ్చారు.








## ఎస్‌బీఐ కస్టమర్లకు గుడ్ న్యూస్... యోనో యాప్‌లో కొత్త ఏఐ ఫీచర్లు

ఇది ఎస్‌బీఐ డిజిటల్ బ్యాంకింగ్‌లో మరో పెద్ద అడుగు. కొత్త ఏఐ ఫీచర్లు, పెట్టుబడి సేవలు, ఆర్థిక సమాచారం, బిజినెస్ బ్యాంకింగ్ సౌకర్యాలు అన్నీ ఒకే ప్లాట్‌ఫామ్‌లో అందుబాటులోకి రావడంతో కస్టమర్లకు బ్యాంకింగ్ అనుభవం మరింత సులభంగా మారనుంది. దేశంలోనే అతిపెద్ద బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), తన డిజిటల్ బ్యాంకింగ్ ప్లాట్‌ఫామ్ యోనోలో కొత్త ఏఐ ఆధారిత ఫీచర్లను జోడించింది. రిటైల్ బ్యాంకింగ్, బిజినెస్ బ్యాంకింగ్ సేవల్లో ఈ కొత్త సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. 53 కోట్ల మంది కస్టమర్లు డిజిటల్ బ్యాంకింగ్‌ను ఇంకా ఎక్కువగా ఉపయోగించేలా చేయడమే దీని లక్ష్యం. బ్యాంక్ 71వ బ్యాంక్ డే సందర్భంగా ఈ కొత్త అప్‌డేట్లను ప్రకటించింది. కొత్త అకౌంట్ ఓపెనింగ్, ఇన్వెస్టింగ్ సేవలు, ఆర్థిక వివరాల ట్రాకింగ్, బిజినెస్ బ్యాంకింగ్ ఆటోమేషన్ వంటి అంశాలపై ఇవి దృష్టి పెట్టాయి. కొత్త కస్టమర్లు ఇప్పుడు ఒకే డిజిటల్ ప్రాసెస్‌లో సేవింగ్స్ అకౌంట్‌తో పాటు డీమ్యాట్ అకౌంట్, ట్రేడింగ్ అకౌంట్ కూడా తెరవచ్చు. ఇందుకోసం ఎస్‌బీఐ, ఎస్‌బీఐక్యాప్ సెక్యూరిటీస్‌తో భాగస్వామ్యం చేసింది. ఇంతకుముందు బ్యాంక్ అకౌంట్, బ్రోకరేజ్ అకౌంట్ వేర్వేరుగా తెరవాల్సి వచ్చేది. ఇప్పుడు రెండూ ఒకే ప్రాసెస్‌లో పూర్తవుతాయి. దీంతో మొదటిసారి ఈక్విటీ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి పని సులభం అవుతుంది. రిటైల్ ఇన్వెస్టింగ్ కూడా మరింత సులభంగా అందుబాటులోకి వస్తుంది. ఇప్పటికే సేవింగ్స్ అకౌంట్ ఉన్న కస్టమర్లు తమ అకౌంట్‌ను కార్పొరేట్ సాలరీ అకౌంట్‌గా ఆన్‌లైన్‌లోనే మార్చుకోవచ్చు. అలాగే సాలరీ అకౌంట్‌ను కూడా బ్రాంచ్‌కు వెళ్లకుండా అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. “ఫైనాన్షియల్ ఫిట్‌నెస్” స్కోర్‌తో మొత్తం ఆర్థిక వివరాలు ఒకేచోట లభిస్తాయి. యోనోలో “ఫైనాన్షియల్ ఫిట్‌నెస్” అనే కొత్త ఫీచర్‌ను ఎస్‌బీఐ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇది సేవింగ్స్, లోన్స్, ఇన్వెస్ట్‌మెంట్స్, ఇన్సూరెన్స్, ఖర్చుల వివరాలు అన్నింటినీ కలిపి ఒకే స్కోర్‌గా చూపిస్తుంది. వాటి ఆధారంగా ఉపయోగకరమైన సమాచారం కూడా అందిస్తుంది. దీంతో కస్టమర్లు తమ మొత్తం ఆర్థిక పరిస్థితిని ఒకే డ్యాష్-బోర్డ్‌లో సులభంగా చూసుకోవచ్చు. “సస్టైనబిలిటీ జర్నీ” అనే కొత్త ఫీచర్ కూడా యోనోలో చేరింది. డిజిటల్ ట్రాన్సాక్షన్స్ వల్ల ఎంత కార్బన్ ఉద్గారాలు తగ్గాయో అంచనా వేసి చూపిస్తుంది. ప్రతి నెలా ఒక గ్రీన్ స్కోర్ కూడా ఇస్తుంది. బిజినెస్ బ్యాంకింగ్‌కు ఏఐ అసిస్టెంట్ అందుబాటులోకి వచ్చింది. బిజినెస్ బ్యాంకింగ్ కోసం ఎస్‌బీఐ “యోనో జీ” అనే ఏఐ ఆధారిత అసిస్టెంట్‌ను యోనో బిజినెస్‌లో అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇది ట్రేడ్ ఫైనాన్స్‌కు సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ప్లాట్‌ఫామ్‌లో నావిగేషన్ చేయడంలో, ట్రాన్సాక్షన్స్‌కు సంబంధించిన సహాయం అందించడంలో కూడా ఉపయోగపడుతుంది. ఎస్‌బీఐ తన ఈట్రేడ్ ఫీచర్‌ను మరింత విస్తరించింది. ఇప్పుడు కార్పొరేట్ యూజర్లు ఇంపోర్ట్, ఎక్స్‌పోర్ట్, ఇన్‌ల్యాండ్ ట్రేడ్ ఫైనాన్స్ ట్రాన్సాక్షన్స్‌ను మొబైల్ ప్లాట్‌ఫామ్‌లోనే చూడవచ్చు, ట్రాక్ చేయవచ్చు, ఆథరైజ్ కూడా చేయవచ్చు. ఈ కొత్త మార్పులు బ్యాంకింగ్‌ను మరింత వేగంగా, సులభంగా, అందరికీ చేరువగా మార్చే దిశగా ఎస్‌బీఐ వేస్తున్న కీలక అడుగులు. డిజిటల్ సేవలు పెరుగుతున్న ఈ కాలంలో, ఇలాంటి ఫీచర్లు కస్టమర్లకు సమయం ఆదా చేయడమే కాకుండా మెరుగైన ఆర్థిక నిర్వహణకు కూడా తోడ్పడతాయి.

# తార్నాక స్ట్రీట్ నెం.3 వెల్ఫేర్
# అసోసియేషన్ అధ్యక్షుడిగా డా. శ్రీరామ్ వెంకటేష్ ఏకగ్రీవ ఎన్నిక





నాచారం (వాయిస్ టుడే):తార్నాక స్ట్రీట్ నెం.3 వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ప్రముఖ సామాజిక సేవకుడు, బీజేపీ నాయకులు డా. శ్రీరామ్ వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక పట్ల కాలనీ నివాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం జరిగిన నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాలనీ అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సంస్థలు, ఆసుపత్రులు, విద్యాసంస్థల ప్రతినిధులు కాలనీ నివాసులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డా. శ్రీరామ్ వెంకటేష్ కాలనీ రూపురేఖలు మార్చేందుకు ప్రతిష్టాత్మక కార్యాచరణను ప్రకటించారు: గత 20 ఏళ్లుగా సరైన సంరక్షణ లేక, అసాంఘిక కార్యకలాపాలకు (ధూమపానం, మాదకద్రవ్యాల వినియోగం) నిలయంగా మారిన స్థానిక పార్కును తన స్వంత నిధులతో ఈ పార్కును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, ఒక అద్భుతమైన ‘ఆయుర్వేద పార్క్’గా మార్చే పనులను ప్రారంభించారు. కాలనీ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు “కాలనీ సమస్యల డ్రాప్ బాక్స్”ను ఏర్పాటు చేయనున్నారు. తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, భద్రత వంటి ఏ సమస్య ఉన్నా కాలనీవాసులు లిఖితపూర్వకంగా ఇందులో వేయవచ్చు. ఈ సమస్యలను అసోసియేషన్ క్రమబద్ధంగా పరిశీలించి, సంబంధిత ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సాధించిన పురోగతి, భవిష్యత్ ప్రణాళికలను ప్రతి నెలా పారదర్శకంగా ప్రజలకు తెలియజేసేందుకు ఒక ప్రత్యేక “కాలనీ న్యూస్ లెటర్”ను విడుదల చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.తార్నాక స్ట్రీట్ నెం.3 వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం: అధ్యక్షులు డా. శ్రీరామ్ వెంకటేష్,ఉపాధ్యక్షులు అడ్వకేట్ శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి మధు, సంయుక్త కార్యదర్శి మహ్మద్ అస్లాం పాషా,ఖజాంచి వెంకట సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు జాయ్, మెర్సీ ఉన్నారు.

# రత్నదీప్ మరో డీమార్ట్ అవుతుందా? మార్కెట్లో బంగారు గని కానుందా?

తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ సూపర్‌మార్కెట్ చైన్‌గా గుర్తింపు పొందిన రత్నదీప్ రిటైల్ ఇప్పుడు స్టాక్ మార్కెట్‌లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమైంది. కొత్త స్టోర్ల విస్తరణ కోసం రూ.400 కోట్ల నిధులు సమీకరించే లక్ష్యంతో కంపెనీ సెబీకి డీఆర్‌హెచ్‌పీ దాఖలు చేసింది. తెలుగు రాష్ట్రాల్లో బాగా పరిచయం ఉన్న రత్నదీప్ రిటైల్ ఇప్పుడు పెద్ద అడుగు వేయడానికి సిద్ధమవుతోంది. కొత్త స్టోర్ల విస్తరణ కోసం నిధులు సమీకరించాలనే లక్ష్యంతో కంపెనీ ఐపీఓ దిశగా ముందుకెళ్తోంది. ఈ ప్రక్రియలో ఎంత మొత్తం సమీకరించాలనుకుంటోంది, ఆ డబ్బును ఎలా వినియోగించనుంది, కంపెనీ ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది అని ఇన్వెస్టర్లు ఆసక్తిగా గమనిస్తున్నారు. సూపర్‌మార్కెట్ చైన్ రత్నదీప్ రిటైల్ ఐపీఓ కోసం భారత సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ (సెబీ)కి డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. ఈ ఐపీఓ ద్వారా ప్రధానంగా కొత్త స్టోర్లను ప్రారంభించేందుకు నిధులు సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఐపీఓలో రూ.400 కోట్ల విలువైన కొత్త షేర్లను జారీ చేయాలని కంపెనీ ప్రతిపాదించింది. అదే సమయంలో ప్రమోటర్లు సందీప్ అగర్వాల్, మనీష్ భర్తియా, మితేష్ భర్తియా కలిసి ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో గరిష్టంగా 1.48 కోట్ల షేర్లను విక్రయించనున్నారు. ఈ వివరాలను జూలై 1న సమర్పించిన డీఆర్‌హెచ్‌పీలో వెల్లడించారు. కొత్త షేర్ల జారీకి ముందు కంపెనీ ప్రీ-ఐపీఓ ప్లేస్‌మెంట్ ద్వారా రూ.80 కోట్ల వరకు సమీకరించే అవకాశాన్ని కూడా పరిశీలిస్తోంది. ఒకవేళ ఆ ప్రక్రియ జరిగితే, కొత్త షేర్ల జారీ ద్వారా సమీకరించే మొత్తం అంత మేరకు తగ్గుతుంది. రత్నదీప్ రిటైల్ ఐపీఓ ద్వారా కొత్త షేర్ల జారీ ద్వారా ఎంత మొత్తం సమీకరించాలని ప్రతిపాదించింది? ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలో ఆహార పదార్థాలు, గ్రోసరీ, ఫ్యాషన్ ఉత్పత్తులు విక్రయిస్తున్న రత్నదీప్ రిటైల్ ప్రస్తుతం 190 స్టోర్లను నిర్వహిస్తోంది.

